RNI NO : APTEL/2022/82921. TGTEL/26/A3256

# మహాన్ న్యూస్

నిజం మా నైజం

తెలుగు దిన పత్రిక

ఆదివారం 11 అక్టోబర్ 2026 | ఎడిటర్ : ఈథ సుజాత | సంపుటి : 12 | సంచిక : 395 | పేజీలు : 8 | వెల : 4/-

Circulated by Hyderabad, Khammam, Medak, Sangareddy, Siddipet, Nalgonda Ananthapur, Kadapa, Chittor, Vishakapatanam

**విలేకరులు కావలెను**

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న మహాన్ న్యూస్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 76740 77551

## రాష్ట్రంలో ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు



- రాష్ట్రంలో తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి వైభవంగా ఉత్సవాలను నిర్వహిస్తున్నారు
- రోజుల పాటు బతుకమ్మ సంబురాలు కనుల పండువగా జరగనున్నాయి.
- పెళ్లైన పడతులు పుట్టింటికి వచ్చి ఆనందంగా జరుపుకునే పండుగ ఇది



## విమానంలో పైలట్ స్మిత్‌పై దాడి కేసు నమోదు చేసిన ఎన్ఐఏ

- విమానం గాల్లో ఉండగానే కెప్టెన్ స్మిత్ మచ్చర్‌పై కో పైలట్ కత్తితో దాడి చేసిన ఘటనపై కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం
- కేసును జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ)కు అప్పగించింది.
- ఘటన వెనుక ఏదైనా పెద్ద కుట్ర ఉందా అనే అంశాన్ని కూడా ఎన్ఐఏ పరిశీలించనుంది.

# కాంగ్రెస్‌కు ఎదురుదెబ్బ







- ఆర్టీసీ ఎన్నికల్లో ఓటమి!
- ప్రశాంతంగా ఆర్టీసీ గుర్తింపు సంఘం ఎన్నికలు
- ఆర్టీసీ గుర్తింపు ఎన్నికల్లో ఏఐటీయూసీ అనుబంధ ఈయూ కూటమి విజయం
- కాంగ్రెస్ ప్రభుత్వం మద్దతు అందించిన తెలంగాణ వర్కర్స్ యూనియన్‌కు కార్మికులు గట్టి షాక్ ఇవ్వడం రాష్ట్ర రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.
- తెలంగాణలో దశాబ్ద కాలం తర్వాత జరిగిన ఆర్టీసీ గుర్తింపు సంఘం ఎన్నిక తుది ఘట్టానికి చేరింది

హైదరాబాద్

తెలంగాణలో ఆర్టీసీ గుర్తింపు సంఘం ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. పదేళ్ల తర్వాత ఎన్నికలు జరగడంతో కార్మిక సంఘాలు అధికారంలోకి వచ్చేందుకు విస్తృత ప్రచారాలు నిర్వహించాయి. ఆర్టీసీ గుర్తింపు ఎన్నికల్లో ఏఐటీయూసీ అనుబంధ ఈయూ కూటమి విజయం దిశగా దూసుకెళ్తోంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం మద్దతు అందించిన తెలంగాణ వర్కర్స్ యూనియన్‌కు కార్మికులు గట్టి షాక్ ఇవ్వడం రాష్ట్ర రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. తెలంగాణలో దశాబ్ద కాలం తర్వాత జరిగిన ఆర్టీసీ గుర్తింపు సంఘం ఎన్నిక తుది ఘట్టానికి చేరింది. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ఎన్నికల్లో 98 శాతం పోలింగ్ నమోదైంది. బరిలోకి దిగిన మూడు కూటముల్లో ఎంప్లాయిస్ యూనియన్ కూటమి విజయం దిశగా దూసుకెళ్తోంది. మొత్తం 11 రీజియన్లలో ఎనిమిదింటిలో ఓట్ల లెక్కింపు ప్రక్రియ పూర్తైంది. ఇందులో 5 రీజియన్లలో ఈయూ - మిగతా 3లో

## పాకిస్థాన్‌లో మరో దారుణం..

- క్రైస్తవుడి ఇల్లు, షాప్‌కు నిప్పు.. 35 కుటుంబాల వలస
- పాకిస్థాన్‌లో క్రైస్తవుడిపై దైవదూషణ ఆరోపణలు
- ఆగ్రహంతో ఇల్లు, దుకాణాన్ని తగలబెట్టిన ముస్లిం మూక
- భయంతో 35కు పైగా క్రైస్తవ కుటుంబాలు గ్రామం విడిచి పరారీ
- భారీగా పోలీసుల మోహరింపు, దర్యాప్తు ప్రారంభం
- దైవదూషణ చట్టాల దుర్వినియోగంపై తీవ్ర ఆందోళన





## మొగాంబో మోదీ ప్రజాస్వామ్యాన్ని నాశనం చేస్తున్నారు

- చేసిన నేరాలకు మూల్యం చెల్లించాల్సిందే’
- చెన్నైలో జరిగిన ఛాత్రోన్ కీ గూంజ్ కార్యక్రమంలో రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు
- దేశంలో ప్రజల గొంతులను అణచివేసేందుకు మోదీ ప్రభుత్వం ప్రయత్నిస్తోంది
- గత 15 ఏళ్లుగా ఆయన సాగిస్తున్న నాటకం ముగింపు దశకు చేరుకుంది

# భవిష్యత్‌లో తీవ్ర సంక్షోభం

- విద్యుత్ సమస్య ఉంది - పొదుపుగా వాడుకోండి
- ఎల్‌నినో పరిస్థితులపై ఉన్నతాధికారులతో సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష
- ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులు, ప్రభుత్వం చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు.
- వచ్చే జూన్ వరకు తాగు, సాగు నీరు, వ్యవసాయం, విద్యుత్ సరఫరాపై ఇప్పటి నుంచి వచ్చే పకడ్బందీ ముందస్తు ప్రణాళికలు రూపొందించాలని
- రాష్ట్రంలో తక్షణ చర్యలకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలి



హైదరాబాద్

ఎల్‌నినో ప్రభావం వల్ల భవిష్యత్తులో తీవ్రమైన సంక్షోభం పొంచి ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. కోవిడ్ తరహాలో ఎల్‌నినో సంక్షోభాన్ని ఎదుర్కొనేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని అధికారులను సీఎం ఆదేశించారు. వచ్చే జూన్ వరకు తాగు, సాగు నీరు, వ్యవసాయం, విద్యుత్ సరఫరాపై ఇప్పటి నుంచి వచ్చే పకడ్బందీ ముందస్తు ప్రణాళికలు రూపొందించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. విస్తృత ప్రచారం చేసి ప్రజలను భాగస్వాముల్ని చేయాలని చెప్పారు. త్వరలో మంత్రులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి తక్షణ చర్యలపై కీలక నిర్ణయాలు తీసుకోనున్నట్లు సీఎం వెల్లడించారు. ఎల్‌నినో పరిస్థితుల ప్రభావంతో అంతర్జాతీయ స్థాయిలో సంక్షోభ - మిగతా 3లో



## ఎంఎస్ఎంఈ బలోపేతానికి సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్

- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు
- ఎంఎస్ఎంఈలు లక్షలాది కుటుంబాలకు జీవనోపాధి కల్పిస్తూ పారిశ్రామికాభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్నాయి
- రాష్ట్రంలో ఈ రంగం అభివృద్ధికి తమ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోంది
- దేశంలోనే తొలిసారిగా ఎంఎస్ఎంఈ పాలసీని తీసుకొచ్చిన ఘనత తెలంగాణకే దక్కింది

హైదరాబాద్

రాష్ట్రంలోని సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల ఎంఎస్ఎంఈను మరింత బలోపేతం చేసేందుకు ప్రత్యేకంగా ‘సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్’ను ఏర్పాటు చేస్తామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు వెల్లడించారు.లఘు ఉద్యోగ్ భారతి (తెలంగాణ) ఆధ్వర్యంలో బంజారాహిల్స్ లోని తాజ్ డెక్కన్ లో శనివారం నిర్వహించిన “ఎల్ యూబీ ఎంఎస్ఎంఈ సౌత్ ఇండియా సమ్మిట్”ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ కేంద్రం ద్వారా “మేడ్ ఇన్ తెలంగాణ” బ్రాండ్ - మిగతా 3లో



## గెలిస్తే నిజాయతీ ఓడితే అవకతవకలా

- ఈసీకి మద్దతుగా 124 మంది మాజీ ఐఏఎస్, ఐఎఫ్ఎస్‌ల బహిరంగ లేఖ
- భారత ఎన్నికల సంఘానికి, సర్ ప్రక్రియకు మద్దతుగా 124 మంది సభ్యుల మాజీ ఐఏఎస్, ఐఎఫ్ఎస్ అధికారుల బృందం ఒక బహిరంగ లేఖను విడుదల
- ఎలాంటి సరైన ఆధారాలు లేకుండా ఓట్ల చోరీ జరిగిందని, ఎన్నికల రిగ్గింగ్ అని ఆరోపణలు చేయడం సరికాదు

## నలుగురు మాజీ సీఎంలు, 7వేల మంది అరెస్ట్

- దిల్లీలో ఉద్రిక్తతకు దారితీసిన సీజేపీ నిరసన
- సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని, ఓటర్ల జాబితాలో అక్రమాలను అరికట్టాలని డిమాండ్ చేస్తూ సీజేపీ చేపట్టిన ఆందోళనలు ఉద్రిక్తతకు దారితీశాయి
- నిరసనల్లో పాల్గొనేందుకు వచ్చిన నలుగురు మాజీ ముఖ్యమంత్రులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.



మహాన్ న్యూస్

# కరెంట్ హెల్పర్‌గా మారిన గోసానుపల్లి సర్పంచ్!

**గ్రామ పండుగ వేళ సేవా స్ఫూర్తి..**

**విధి నిర్వహణలో కార్మికులకు చేదోడువాదోడు**

**మహాన్ న్యూస్, దుబ్బాక, అక్టోబరు 10:** గ్రామానికి ప్రథమ పౌరుడిగా ఎన్నికైనా.. తనకు తెలిసిన పనిని చేయడంలో మాత్రం వెనుకడుగు వేయలేదు ఆ సర్పంచ్. పండుగ వేళ గ్రామంలో విద్యుత్తు దీపాల ఏర్పాటుకు స్వయంగా నడుం బిగించి కార్మికులకు సహాయకుడిగా మారారు. ఆయనే దుబ్బాక మండల పరిధిలోని గోసానుపల్లి గ్రామ సర్పంచ్ మాడుగుల నర్సింలు. గ్రామంలో శనివారం పెతర అమావాస్యను పురస్కరించుకుని బతుకమ్మ పండుగ ప్రారంభ సంబరాల నేపథ్యంలో వీధి దీపాల ఏర్పాట్లు చేపట్టారు. గ్రామ రహదారులకు ఇరువైపులా విద్యుత్తు దీపాలను అమర్చే పనులు జరుగుతుండగా.. సర్పంచ్ నర్సింలు స్వయంగా అక్కడికి చేరుకుని విద్యుత్తు సిబ్బందికి సహకరించారు. గతంలో విద్యుత్తు మరమ్మతుల పనుల్లో



అనుభవం ఉండటంతో.. తనకు తెలిసిన పనే కదా అని భావించి కార్మికులకు చేదోడువాదోడుగా నిలిచారు. తెలిసిన పనిని చేయడంలో ఆనందం గతంలో తాను విద్యుత్తు మరమ్మతుల పనులు చేసేవాడినని, ప్రస్తుతం ప్రజలు తనకు సర్పంచ్‌గా సేవ చేసే అవకాశం కల్పించారని నర్సింలు తెలిపారు. తనకు తెలిసిన పనిలో కార్మికులకు సహాయం చేసే అవకాశం రావడం సంతోషంగా ఉందన్నారు. పదవి ఏదైనా గ్రామ



ప్రజలకు సేవ చేయడమే తన లక్ష్యమని ఆయన అభిప్రాయపడ్డారు. గ్రామ అభివృద్ధితోపాటు పండుగల సమయంలో ప్రజలకు అవసరమైన సౌకర్యాల కల్పనలోనూ ముందుండటం పలువురిని ఆకట్టుకుంది. ప్రజాప్రతినిధిగా బాధ్యతలు నిర్వహిస్తూనే.. అవసరమైన చోట స్వయంగా శ్రమిస్తూ సేవా స్ఫూర్తిని చాటిన సర్పంచ్ నర్సింలు తీరు గ్రామస్థుల దృష్టిని ఆకర్షించింది.

## దీవి గోపాలచార్యులు గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు ఘన నివాళులు అర్పిస్తూ కర్నాటి మనోహర్




దీవి గోపాలచార్యులు గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు ఘన నివాళులు అర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం జననము 10 అక్టోబర్ 1872 రోజున మరణము 29 సెప్టెంబర్ 1920 వైద్యశాస్త్రవేత్త హిందూ సాంప్రదాయ వైద్య పరిశోధకులు ఆయుర్వేద పండితులు అఖిలభారత ఆయుర్వేద విద్యాపీఠానికి పూర్వాధ్యక్షులు 1917 లో ఆయన అఖిలభారత ఆయుర్వేద విద్యాపీఠానికి అధ్యక్షత వహించి దేశవ్యాప్తంగా ఆయుర్వేద అభివృద్ధికి కృషిచేసిన వైద్యరత్న ఆయుర్వేద మార్తాండ భీష్ముని బిరుదు పొంది ప్రఖ్యాత చెందాడు ఆయుర్వేద వైద్యానికి ప్రఖ్యాతి పొందిన గోపాల ఆచార్యులు దేశవ్యాప్తంగా ఆయుర్వేద్యాన్ని ప్రచారం చేయడంలోనూ విస్తృతమైన వ్యాప్తికి కృషి చేయడంలోనూ ప్రశంసలు పొందారు గోపాలచార్యులు పలు జాతీయ సదస్సులో కార్యక్రమాల్లో పాల్గొని ప్రసంగించారు జననం 10 అక్టోబర్ 18 72 రోజున బందరులో జన్మించినాడు మరణము 29 సెప్టెంబర్ 1920 మృతి ఆయుర్వేద వైద్యులు అఖిల భారత ఆయుర్వేద విద్యాపీఠం పూర్వ అధ్యక్షులు ఆయుర్వేద మార్తాండ భీష్ముడు బాల్యం విద్యాభ్యాసం ఈయన స్వగ్రామకృష్ణ జిల్లా నాగాయలంక మండలం డివిసీమలోని భావదేవరపల్లి గ్రామం అయితే బందర్ లో 10 అక్టోబర్ 1872 రోజున జన్మించినాడు ప్రాథమిక విద్యాభ్యాసం అనంతరం 1886లో తిరుపతి వెళ్లి మహంతు పాఠశాలలో కొంతకాలం చదివిన సంస్కృతగా భాషాధ్యాయణం పూర్తి చేసిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా పర్యటన చేశారు ఆ సందర్భంలోనే సాటి ప్రజల ఆరోగ్య సమస్యలను అవగాహన చేసుకుని వైద్య పరిశోధనలు పట్ల మక్కువ పెంచుకున్నాడు సామాజిక సేవకు ప్రాచీర హిందూ సంప్రదాయ వైద్య విధానమే ఉత్తమమని నిర్ధారణ పరిశోధనలు కర్ణాటక రాష్ట్రం పేరు మైసూరులోని సంస్కృతిక కళాశాలలో చేరి ఆయుర్వేద వైద్య విద్యార్థిగా అభ్యసనం చేసినారు ప్రాచీన హిందూ వైద్యశాస్త్రాలలో ప్రధాన విభాగంగా రూపొందించిన ఆయుర్వేద వైద్య చికిత్స శాస్త్రమును అపోసన పట్టాడు 1893లో వైద్య విద్యాభ్యాసాన్ని పూర్తిచేసుకుని రెండేళ్ల పాటు విస్తృతంగా దేశ పరిటాల చేశారు పర్యటనలు చేస్తూనే నగరంలోని గ్రామాలలోని విష ధరలను శశిరుతతో సేవించి వైద్య పరిశోధన చేశాడు ఆయా ప్రాంతంలోని ప్రకృతి వనరులను మూలికలను క్షుణ్ణంగా అధ్యయనం చేశాడు ఆయా ప్రాంతంలోని ప్రకృతి వనరులను మూలికలను క్షుణ్ణంగా అధ్యయనం చేశారు ఆ సమయంలో 1894 నుండి 1895 వరకు కలరా ప్లేగు వ్యాధులు దేశమంతా వ్యాపించి ఉన్నాయి సరైన ప్రామాణిక మందులు లేక వందలాదిమంది మృత్యువాత పడటం చూసిన మనసు తల్లిని పోయింది బెంగళూరులోని జియో స్థాపికల్ సొసైటీ వారి ఆసుపత్రిలో వైద్యులుగా చేరి చాలా కాలం వైద్య సేవలు అందిస్తూ ప్రత్యక్ష శాస్త్రాను భవాని సంపాదించినాడు 1898 నుండి 1899లో బెంగళూరు నగరాన్ని కూడా గొప్ప భయంకర ప్లేగు వ్యాధి చుట్టుముట్టింది ప్రజల్లో భయాందోళన ఆహాకారాలు చేశారు ఇదే సమయంలో మైసూరు మహారాజు రాష్ట్ర ఆస్థాన చికిత్సలుగా నియమించుకున్నాడు ప్లేగుమందు ఆవిష్కరణ లేపు కలరా వ్యాధుల నిరోధానికి ప్రాచీన హిందూ సాంప్రదాయ వైద్యాన్ని ఉపయోగించుకొని శత్షచిత్యమృతం హైమాది పంకం పానకం అనే రసాయనాలు సృష్టించి ఔషధ రూపంలో వ్యాధిగ్రస్తులకు అందించినాడు ఆ విధంగా ప్రజలకు ఎంతో మేలు కొన గూర్చినాడు తర్వాత కొద్ది కాలానికి చిన్న పట్టణం చేరి శ్రీ కన్యకా పరమేశ్వరి ఆయుర్వేద కాలేజీ అండ్ హాస్పిటల్ లో ప్రొఫెసర్గా వైద్యులుగా పనిచేశారు ఇంగ్లీష్ రాకుండా ఎనిమిది భారత జాతీయ భాషలు మీద సాధికారత సంపాదించుకున్నారు వైద్యులుగా పనిచేస్తున్న సమయంలోనే గొప్ప పేరు ప్రతిష్టలు సంపాదించుకొని మద్రాసులోనే ఆయుర్వేద సేవలను నెలకొల్పినాడు మరణించేవరకు అక్కడే ఉన్నారు మద్రాసు ఆయుర్వేద కాలేజీకి కొంతకాలం ప్రిన్సిపాల్ గా వ్యవహరించినాడు ఆయుర్వేదంగా శల్య తంత్రము అనే గ్రంథం రచించినాడు సేవలు ఆయుర్వేద వైద్య జగత్తుకు ప్రచారం కల్పించడానికి ఆహారహం ప్రశ్నించినాడు ఈయన జీవితమే భారత దేశ ఆయుర్వేద చరిత్రగా మా చెల్లింది ఇక సంధ్యాగ్రహి అవిశ్రాంత వైద్య పరిశోధకులు కావడంతో 1919లో శ్రీ ధన్వంతరీ పక్షపత్రికను స్థాపించి ఆంధ్రదేశమంతటా వ్యాపింపజేశారు ఆయుర్వేద వైద్య ప్రచారానికి అహరహం కష్టిస్తూ తమ సంపాదనంతటిని వేయపరిచినాడు ఆలిండియా ఆయుర్వేదిక్ కాంగ్రెస్కు అధ్యక్షుడిగా కొద్దికాలం ఉన్నాడు ముఖ్యంగా దక్షిణ పతంలో ఆయుర్వేద వైద్యానికి మన ప్రాణ ప్రతిష్ట చేసి యావత్ భారత ఖ్యాతిగాంచిన ఏకైక ఆంధ్రుడు అయితే ఈ మాత్రం చారిత్రాత్మ గుర్తింపు నోచుకోలేదు మరణము ఆయుర్వేద వైద్య ప్రక్కీరలో నూతన ఆవిష్కారాలు చేసిన ఈయన 29 సెప్టెంబర్ 1920 రోజున మృతిచెందినాడు మైసూరు మద్రాసులో ప్రభుత్వ ఆయుర్వేది కాలేజీలలో ఆయుర్వేద బోధనకు ప్రత్యేకించి ప్రొఫెసర్ పదవులను ప్రవేశపెట్టడానికి కృషిచేసిన మహానుభావుడైన ఈరోజు దీవి గోపాలచార్యులు గారి జయంతి సందర్భంగా మరొకసారి అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి నటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బిసి ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమస్య ఫోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారతదేశ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బిసిఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్ గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి పెరుగనియోధులు బీసీ ఉద్యమ నాయకుడు మీ అందరికీ సుపరిచితుడు మీ అందరి అభిమాన నాయకుడు మీ కర్నాటి

## ఎస్ ఏ డాంగే గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు ఘన నివాళులర్పిస్తూ కర్నాటి మనోహర్




ఎస్ ఏ డాంగే గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ నాగేశ్వరావు శ్రీపాద అమృత్ డాంగే అని పిలువబడే గారి జననము 10 అక్టోబర్ 1899 రోజున జన్మించినాడు మరణము 22 మే 1991 రోజున కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా సిపిఐ వ్యవస్థాపక సభ్యుడు భారత ట్రేడ్ యూనియన్ ఉద్యమంలో బలమైన నాయకుడు చైర్మన్ ఆఫ్ ద కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా పదవి కాలము 25 ఫిబ్రవరి 1962 నుండి 28 నవంబర్ 1981 వరకు మెంబర్ అఫ్ పార్లమెంట్ లోక్సభ పదవీకాలం 5 ఏప్రిల్ 1967 నుండి 5 ఏప్రిల్ 1977 వరకు వ్యక్తిగత వివరాలు 10 అక్టోబర్ 1899 రోజున కరంకోన్ నాసిక్ మహారాష్ట్ర ఇండియా భారత దేశంలో పుట్టినాడు మరణము 22 మే 1991 రోజున వయసు 91 సంవత్సరంలో మరణస్థలం బొంబాయి మహారాష్ట్ర భారత దేశము జాతీయత బ్రిటిష్ ఇండియన్ 1899 నుండి 1947 వరకు ఇండియన్ 1947 నుండి 19 91 వరకు రాజకీయ పార్టీ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా జీవిత భాగస్వామి సంతానము రోజా విద్యాధర్ దేశ్ పాండే పురస్కారాలు ఆర్డర్ ఆఫ్ లయన్ చరిత్ర మహారాష్ట్రలోని నాసిక్ జిల్లాలో మరాటి బ్రాహ్మణ కుటుంబంలో జన్మించిన డేంగే 19 సంవత్సరాల వయసులోని బాంబే స్టాక్ చేంజిలో తన తండ్రి వాణిజ్య వాటాలకు సహాయం చేసేవాడు తన తండ్రి మరణం తర్వాత డేంగే తన చదువును వదిలి మహాత్మా గాంధీ సహా కార్యతర ఉద్యమంలో చేరాడు అయినప్పటికీ అతను గాంధీ వాదంపై సందేహాన్ని పెంచుకున్నాడు మార్క్సిజం ప్రభావంతో 1921లో గాంధీ వర్సస్ లెనిన్ అనే వ్యాసం రాశాడు బొంబాయి లోని ఒక పిండి మిల్లు యజమాని ఆర్బి టోల్వాల్ దీనిని చదివి మార్క్సిజంపై గాంధీ అధ్యయనానికి సహాయం చేశారు మొదటి సోషలిస్టు వారపత్రిక సోషలిస్టు స్థాపకుడు బ్రిటిష్ పాలన సమయంలో డాంగే కమ్యూనిస్టు కార్మిక ట్రేడ్ యూనియన్ కార్యక్రమాలపై అధికారులు అరెస్టు చేశారు డాంగే మొత్తం 13 సంవత్సరాల జైలు శిక్ష అనుభవించినాడు మహారాష్ట్ర రాష్ట్ర ఏర్పాటులో డాంగే ముఖ్యమైన పాత్ర పోషించినాడు 1927లో డాంగే బొంబాయిలో క్రియాశీల కార్మిక సంఘం నాయకుడు అయ్యారు కార్మిక సంఘం యూనియన్ సభ్యుల సభ్యత్వాని 324 నుండి 54 వేల వరకు పెంచడంలో డాంగే ప్రధాన పాత్ర పోషించినాడు డాంగే క్రాంతి అనే మరాఠీ పత్రికకు కూడా ప్రారంభించినాడు ఇది కార్మిక ఉద్యమానికి ప్రతిబింబముగా పనిచేసినది డాంగే అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ సంయుక్త కార్యదర్శిగా తరువాత అధ్యక్షుడిగా పనిచేసినాడు 1945లో వరల్డ్ ఫెడరేషన్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ కు వర్కింగ్ ప్రెసిడెంట్గా ఉన్నారు. ఆరు దశాబ్దాలకు పైగా కార్మిక ట్రేడ్ యూనియన్ ఉద్యమంలో అతను ప్రధాన పాత్ర పోషించిన రాజకీయ జీవితం 925 కాన్పూర్ లో జరిగిన సమావేశంలో కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా స్థాపనలో డాంగే హాజరయ్యారు 1950లో అతను సిపిఐ పోలేడు దూరంలో భాగమయ్యారు 1962లో పార్టీ అధ్యక్షులుగా చైర్మన్ ఎంపిక అయ్యాడు రాజకీయ విజయాలలో 1946 నుండి 1951 వరకు బొంబాయి శాసనసభ్యుడిగా ముంబై సౌత్ సెంట్రల్ లోక్సభ నియోజకవర్గాల నుండి రెండు నాలుగవ లోక్సభ సభ్యుడిగా ఎన్నికయ్యారు 1960లో మహారాష్ట్ర రాష్ట్ర ఏర్పాటుకు నాయకత్వం వహించిన ఘనత అతనికి దక్కింది భారతదేశ స్వాతంత్రం తరువాత చైనా విభజన చైనా భారతీయ యుద్ధం వంటి సంఘటనలు వివాదాల పరంపరను డాంగే ఖండించినాడు 1963 లో ఏర్పడిన ఫ్రంట్ పాపులర్ గోవా పార్టీలో కీలకంగా పనిచేశాడు 1964లో కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియాలో చీలికకు దారితీసింది విడిపోయిన కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా మార్క్ లిస్ట్ సిపిఐ ఎం గా చీలిపోయిన డే రష్యా సోవిట్ అనుకూల సిపిఐ కి చైర్మన్ గా కొనసాగినాడు 1970 చివరినాటికి భారత జాతీయ కాంగ్రెస్ అప్పటి కాంగ్రెస్ ప్రధాని ఇందిరాగాంధీకి మద్దతు ఇచ్చే డాంగే రాజకీయ శైలని పార్టీలో కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా ఎక్కువ మంది వ్యతిరేకించారు 1980లో పార్టీ నాయకత్వం నుండి గంగే వైదొలినాడు తరువాత 1981లో సిపిఐ నుండి బహిష్కరించబడ్డాడు ఆ తర్వాత అతని కుమార్తె రోజా దేశ్పాండే 1980లో స్థాపించిన అఖిల భారత కమ్యూనిస్టు పార్టీ ఏఐసిపి లో చేరినారు కాంగ్రెస్తో నిరంతరం సహకారాన్ని అందించిన సిపిఐ ఉగ్రవాదుల బృందం 1987లో ఇండియన్ కమ్యూనిస్టు పార్టీలో విలువైన కావడంతో ఏఐసిపి ను అనుసరించి యునైటెడ్ కంపెనీస్ పార్టీ ఆఫ్ ఇండియా ఏర్పాటు చేశారు విలీనం ఉన్నప్పటికీ యు సిపిఐ ద్యాంకి స్వయంగా భారత కమ్యూనిస్టు ఉద్యమంలో అట్టడుగునా పెరిగాడు ఇందిరాగాంధీ 1975 జోన్ సంవత్సరంలో విధించిన అత్యవసర పరిస్థితి ఎమర్జెన్సీ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా సమర్థించేది పొరపాటు చేసింది అని ఇండియా టుడే ఇంటర్వ్యూలో పేర్కొన్నారు దీనికి తగిన మూల్యం పార్టీకి లభించిందని చెప్పారు దాంగే కులరహిత సమాజమునకు నక్సలిజంకు వ్యతిరేకి అని అనేవారు శ్రీపాద అమృత్డాంగే 22 మే 1991 తన 92 ఏళ్ల వయసులో బొంబాయిలో మరణించినాడు ఈ రోజు డాంగే గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోరి కమిటీ సభ్యులు మరియు బీసీఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు పొందిన కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరి వాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగనియోధుడు బిసి ఉద్యమ నాయకుడు మీ అందరికీ సుపరిచితుడు మీ అభిమాన నాయకుడు మీ కర్నాటి

## క్రమ కేసులతో వైఎస్సార్‌సీపీ శ్రేణుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయలేరు! మార్త శ్రీనివాసరావుకు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు పరామర్శ



ఎన్టీఆర్ జిల్లా । కంచికచర్ల: కూటమి ప్రభుత్వం నమోదు చేసిన కేసులో బెయిల్‌పై జైలు నుంచి విడుదలైన ఎన్టీఆర్ జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు మార్త శ్రీనివాసరావును నందిగామ మాజీ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు గారు పరామర్శించారు. పరిటాల గ్రామంలోని ఆయన నివాసానికి ఈరోజు ఉదయం వెళ్లి, పార్టీ నాయకులతో కలిసి శ్రీనివాసరావును పరామర్శించి, ఆయనకు అండగా నిలిచారు. డీఎస్సీ నియామకాల అంశంపై పార్టీ పిలుపు మేరకు విజయవాడలోని నాబార్డ్ కార్యాలయంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న మార్త శ్రీనివాసరావుతో పాటు పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులపై కేసులు నమోదు చేసి జైలుకు పంపారని పార్టీ నాయకులు పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించడం, నిరసన తెలపడం ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికీ ఉన్న హక్కు అని వైఎస్సార్‌సీపీ శ్రేణులు స్పష్టం చేస్తున్నాయి. రాజకీయ ఒత్తిళ్లకు, కేసులకు భయపడకుండా ప్రజల పక్షాన నిలబడే పార్టీ నాయకులకు అండగా ఉంటామని ఈ పరామర్శ ద్వారా డాక్టర్ మొండితోక జగన్మోహనరావు గారు భరోసా కల్పించారు. కష్టకాలంలో పార్టీ నాయకులకు అండగా నిలవడం, కార్యకర్తల్లో మనోధైర్యాన్ని నింపడం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకత్వ నిబద్ధతకు నిదర్శనంగా పార్టీ శ్రేణులు పేర్కొన్నాయి. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో విశ్రాంతి తీసుకుంటున్న పార్టీ కార్యకర్త మున్నంగి వీరారెడ్డిని పరామర్శించిన డాక్టర్ మొండితోక జగన్మోహనరావు



**ఎన్టీఆర్ జిల్లా / కంచికచర్ల:** కంచికచర్ల మండలం పరిటాల గ్రామానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త మున్నంగి వీరారెడ్డిని మాజీ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు గారు పరామర్శించారు. అనారోగ్యంతో ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న వీరారెడ్డిని ఆయన స్వయంగా కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి సాధారణ జీవితం కొనసాగించాలని ఆకాంక్షిస్తూ, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యారంగ సేవలకు గుర్తింపు.. లూటే ప్రత్యూషకు సన్మానం




**మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక** తేదీ :10-10-2026 నిర్మల్ జిల్లా ముథోల్ మండల ప్రతినిధి కత్తి దశరథ్. అనసూయ పవార్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపిక విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తూ, విద్యారంగంలో అంకితభావంతో సేవలందిస్తున్న ఉపాధ్యాయురాలికి అరుదైన గౌరవం దక్కింది. ముథోల్‌లోని లిటిల్ ఫ్లవర్ పాఠశాల సీనియర్ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయురాలు లూటే ప్రత్యూష అనసూయ పవార్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆమెకు ఘనంగా సన్మానం చేశారు. ట్రస్ట్ అధినేత, ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యారంగంలో ప్రత్యూష అందిస్తున్న సేవలను గుర్తించి ఆమెను సత్కరించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతోపాటు వారిలో క్రమశిక్షణ, సామాజిక స్పృహ, నైతిక విలువలను పెంపొందించడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది లిటిల్ ఫ్లవర్ పాఠశాల ప్రిన్సిపాల్ నజీబ్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల బాధ్యత కేవలం పాఠాలు బోధించడానికే పరిమితం కాదని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేసి, ఉన్నత లక్ష్యాలను సాధించేలా ప్రోత్సహించడం కూడా ముఖ్యమని పేర్కొన్నారు. విద్యార్థుల అభ్యున్నతికి అంకితభావంతో కృషి చేసే ఉపాధ్యాయులను గుర్తించి సత్కరించడం అభినందనీయమన్నారు. విద్యారంగంలో విశేష సేవలందించే ఉపాధ్యాయులకు ఇలాంటి గుర్తింపులు మరింత ప్రోత్సాహాన్ని, స్ఫూర్తిని అందిస్తాయని పలువురు అభిప్రాయపడ్డారు. లూటే ప్రత్యూషకు లభించిన ఈ గౌరవం పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల్లో ఆనందాన్ని నింపింది.

# సంగం రెడ్డి సత్యనారాయణ గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్

సంగం రెడ్డి సత్యనారాయణ ప్రత్యేక తెలంగాణ ఉద్యమకారుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి ముచ్చర్ల సత్యనారాయణగా పిలువబడే సంఘం రెడ్డి సత్యనారాయణ గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళు లర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం మాజీ మంత్రి తొలి తరం వాగ్గే కారుడు తెలంగాణ వైతాళికుడు తెలంగాణ ఉద్యమానికి బొడ్రా ఇలాంటివారు తెలంగాణ కోసం జీవితాంతం ఉద్యమించిన పోరాట యోధుడు రాష్ట్ర రవాణా శాఖ మంత్రిగా పదవీకాలం 1983 నుండి 1984 వరకు ఆంధ్రప్రదేశ్ శాసనసభ్యుడు పదవి కాలం 1983 నుండి 1984 వరకు వ్యక్తిగత వివరాలు 21 జనవరి 1933 రోజున ముచ్చర్ల హసన్పర్తి మండలం హనుమకొండ జిల్లా తెలంగాణ రాష్ట్రం భారతదేశంలో జన్మించినాడు మరణము 10 అక్టోబర్ 2016 వయస్సు 83 సంవత్సరములు మరణ స్థలం హైదరాబాద్ జీవిత భాగస్వామి శకుంతల సంతానం సంఘం రెడ్డి బొజ్జరాజ్ యోగిరాజ్ పృథ్వీరాజ్ మాధవి మతం హిందూ జననం బాల్యం సత్యనారాయణ సొంత ఊరు హనుమకొండ జిల్లా హసన్పర్తి మండలంలోని ముత్యాల గ్రామం తల్లితండ్రులు నరసింహ నరసయ్య 21 జనవరి 1933 రోజున జన్మించినాడు బాల్యం నుంచి చురుకుతనంతో ఆటపాటలు అందుకుని ఆసక్తి కాకుండా శ్రీకృష్ణతులాభారం సత్య హరిచంద్ర వంటి నాటకాలు వేసి బహుమతులు గెలుచుకున్నారు ఇంటర్మీడియట్ సహ విద్యార్థి అయిన జయశంకర్ ఆ నాటకాల్లో స్త్రీ పాత్రను వేసేవారు రాజకీయ ప్రవేశం 1959లో పంచాయతీరాజ్ వ్యవస్థ వచ్చిన తర్వాత తొలత ముత్యాల గ్రామ సర్పంచ్గా ఉమ్మడి రాష్ట్రంలో రెండు సార్లు సమితి అధ్యక్షుడిగా ఆ తర్వాత హనుమకొండ పంచాయతీ ప్రెసిడెంట్గా సేవలందించి తన ఊరు పేరైన ఇంటిపేరుగా మారిపోయి ముచ్చర్ల సత్యనారాయణ ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించిన 1983లో ఎన్టీ రామారావు స్థాపించిన టిడిపి తరపున 1983లో హనుమకొండ శాసనసభ నియోజకవర్గాల నుండి టిడిపి అభ్యర్థిగా పోటీ చేసి తన రాజకీయ గురువు కాంగ్రెస్, 21,411, ఓట్ల మెజార్టీతో గెలిచి 1983 నుండి 1985 వరకు రాష్ట్ర రవాణాశాఖ మంత్రిగా పని చేసినాడు ఎన్.టి.రామారావు హార్ట్ సర్జరీ కోసం అమెరికా వెళ్ళినప్పుడు నాదెండ్ల భాస్కరరావు ఎన్టి రామారావుకు వెన్నుపోటు పొడిచిన సమయంలో ముత్యాల సత్యనారాయణ నాదెండ్ల భాస్కరరావు క్యాబినెట్ లో జాయిన్ అయ్యే తన పొలిటికల్ లైఫ్ మీ క్లోజ్ చేసుకున్నాడు ఒక టైం ఎమ్మెల్యే ఎన్టీఆర్ టిడిపి పార్టీలో టిఆర్ఎస్ వ్యవస్థాపక సభ్యులు ఒకడిగా తెలంగాణ ఉద్యమంలో ప్రధాన పాత్ర పోషించినాడు కానీ స్వతంత్ర వ్యక్తిత్వం తలవంచనైజమ్ కలిగిన సత్యనారాయణ రాజకీయాలకు దూరమై చాలా కాలం ఒంటరిగా ఉండిపోయాడు 21న కె చంద్రశేఖర రావు తెలంగాణ రాష్ట్ర సమితి ఏర్పాటు చేసి మనిదశ ఉద్యమం ప్రారంభించినప్పుడు సత్యనారాయణ ఇచ్చిన సూచనలు ఉద్యమ నిర్మాణానికి ఎంతగానో తోడ్పడ్డాయి ఇడ్లీ సాంబార్ గో బ్యాక్ ఉద్యమం 1952 నాటి ఇడ్లీ సాంబార్ గోపి గోపి ఉద్యమాన్ని వరంగల్ లో మొదట ఆరంభించిన వారు సంఘం రెడ్డి పోలీస్ స్టేషన్ తర్వాత హైదరాబాద్ రాష్ట్ర పరిపాలన బాధ్యతలు చేపట్టిన మిలిటరీ జనరల్ చౌదరి అధికార భాషలు చదివి ఉన్నత స్థాయి పదవుల్లో ఉన్న సివిల్ పోలీస్ అధికారులతో సహా దాదాపు 50 వేల పోస్టులను రద్దుచేసి వారి స్థానంలో ఆంగ్లం తెలిసిన నాన్ ముల్కీలైన ఆంధ్ర ప్రాంత వారిని వివిధ పోస్టుల్లో నియమించడంతో ముల్కీ నాన్-మూల్ కి సమస్య ఉత్పన్నమైంది రెండువేల కాలంలో అప్పటి వరంగల్ డివిజన్ ఇన్స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్ కు పని చేసిన సెటిలర్ వార్త సారధి ఏకపక్షంగా 180 మంది స్థానిక ఉపాధ్యాయులను దూరప్రాంతాలకు బదిలీ చేసి వారి స్థానంలో ఆంధ్ర ప్రాంతం వారిని నియమించడంతో వరంగల్ లో ఆందోళన మొదలైంది ఆందోళనలో ముందు భాగాన నిలిచిన సత్యనారాయణ విద్యార్థి యాక్షన్ కమిటీ ఏర్పాటు చేసి ఉద్యమంలో కీలక భూమిక పోషించినాడు 1953 డిసెంబర్ లో భాషా ప్రయోక్త రాష్ట్రాల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం నాటి ఒరిస్సా గవర్నర్ సయ్యద్ ఫజల్ అలీ చైర్మన్గా స్టేట్ రి ఆర్గనైజేషన్ కమిటీ ఏర్పాటు చేసినప్పుడు రాబోయే ప్రమాదాన్ని ముందే గ్రహించిన సత్యనారాయణ సోదర తెలుసుకోరా నీరా మోసపోకురా గోసపడతావురా అంటూ జరిగే మోసాన్ని ముందుగానే ఊహించి హెచ్చరించిన తాను ఊహించినట్లుగానే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పెద్ద మనుషుల ఒప్పందాన్ని రక్షణ సూత్రాలను యదేచ్ఛగా ఉల్లంఘించడంతో సంజీవరెడ్డి మామా సంజీవరెడ్డి మామ చలే జావో రాయలసీమ టు పాట ద్వారా ఆగ్రహం వ్యక్తం చేశారు టీ పురుషోత్తం రావు తో కలిసి తెలంగాణ రక్షణలకు ఉద్యమ సమితిని స్థాపించి తెలంగాణ జిల్లాలన్నీ తిరిగి అనేక బహిరంగ సభలను నిర్వహించి ప్రజలకు చైతన్య పరిచరం ఆ సమయంలో స్థానికులకు పాల్వంచలోని కొత్తగూడెం థర్మల్ విద్యుత్ స్టేషన్లో ఉద్యోగం నియామకాల విషయంలో స్థానికులకు జరిగిన అన్యాయం ఉద్యమ రూపం దాల్చిన 69 నాటికి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి అంకురార్పణ చేసింది దాంట్లో భాగంగా 1969 జనవరి 8 తేదీన ఖమ్మంలో అన్న భక్తుల రవీంద్రనాథ్ అనే విద్యార్థి తెలంగాణ కోసం అమర నిరాహార దీక్ష చేసిన సందర్భంగా తన మాట పాటలతో ఉద్యమ స్ఫూర్తిని రగిలించినాడు 1969 ఉద్యమంలో రాజకీయ నాయకత్వం లేకుండా ఉద్యమం గెలుపొందదని గ్రహించి ఉద్యమానికి దూరంగా ఉన్న మర్రి చెన్నారెడ్డిని



ఉద్యమంలోకి ఆహ్వానిస్తూ రావోయి రావోయి మర్రిచెన్నారెడ్డి ఇకనైనా రావేమీ వెర్రిచెన్నారెడ్డి అంటూ పాట ద్వారా పిలుపునిచ్చినాడు కానీ కువ్యత్తుల లేచిన తెలంగాణ ఉద్యమాన్ని ఆంధ్ర పాలకులు తుపాకీ కాలుపులతో అణిచివేశారు తెలంగాణ ఆకాంక్ష చావని సత్యనారాయణ జై తెలంగాణ పత్రిక స్థాపించి తెలంగాణ భావజావాల ప్రచారం చేపట్టినాడు తెలంగాణ వస్తుందని నమ్మకం ఉంది అనే సత్యనారాయణ రాష్ట్ర ఏర్పాటుతో చాలా సంతోషించినాడు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమించిన తొలి రత్తారం నాయకుల్లో ముందు వరుసలో నిలిచిన సంఘం నుండి సత్యనారాయణ 10 అక్టోబర్ 2016 రోజున హైదరాబాదులో మరణించినాడు అప్పటికి ఆయన యొక్క వయసు 83 సంవత్సరములు ఈరోజు సంఘం నుండి సత్యనారాయణ గారి వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవాధ్యక్షుడు మరియు బీసీఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం మరియు 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తండా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు పొందిన కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరి వాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి హోలు పరిగణ యోధుడు బిసి ఉద్యమ నాయకుడు మీ అందరికీ సుపరిచితుడు మీ అభిమాన నాయకుడు మీ కర్నాటి

# సుద్దాల హనుమంతు గారి జయంతి సందర్భంగా అభినందనలు మరియు ఘన నివాళులర్పిస్తుంది కర్నాటి మనోహర్

సుద్దాల హనుమంతు గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళు లర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం జననము అక్టోబర్ 1010 రోజున మరణము 1982 ప్రజాకవి కవిగా కళాకారుడిగా అంతకుమించి క్రమశిక్షణ కలిగిన కమ్యూనిస్టుగా జీవితమంతా కష్టజీవుల కోసం కమ్యూనిస్టు ఉద్యమం కోసం అంకితం చేసిన వ్యక్తి తెలంగాణ జాతీయ వత్తుని తన కవితలతో మేలుకొలిపిన మహాకవి సుద్దాల హనుమంతు ఆయన కవితలో ఆవేశం ఉంటుంది అర్థాలు ఆలోచన ఉంటుంది ఆ భావాల్లో సామాజిక స్పృహ ఉంటుంది సామాజిక స్పృహతో అనేక ఆవేశంగా అర్థవంతంగా చేసే ఆలోచన సుద్దాల కవిత జననము వృత్తి జీవితం యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలంలోని పాలడుగు గ్రామంలో జూన్ 1910 నెలలో పద్మశాలి కుటుంబంలోని బుచ్చి రాములు లక్ష్మి నరసింహ దంపతులకు జన్మించిన హనుమంతు ఇంటి అసలు పేరు గుర్రం కానీ తర్వాత ఆయన గుండాల మండలం సుద్దాల గ్రామంలో నివసించడంతో ఆ ఊరి పేరే ఇంటిపేరుగా మారేది సుద్దాల హనుమంతు పేరు ఒక్క తెలంగాణకే పరిమితం కాలేదు అంటే అతిశయోక్తి కాదు పాట ద్వారా ప్రజల్లో ప్రచారమై ప్రజాకవిగా నిలబడ్డాడు నాటి నిజాం వ్యతిరేక ఉద్యమంలో బతికున్నంత కాలం ప్రజల బాణీలోనే పాటల అందించి పోరాటానికి తన జీవితాన్ని అంకితం చేసిన అచ్చమైన ప్రజాకవి సుద్దాల హనుమంతు హనుమంతు తండ్రి ఆయుర్వేదం వైద్య వృత్తిలో కుటుంబం గడుస్తుంది చిన్ననాటి నుండి హరికథలు పాటలు నాటకాలు అంటే హనుమంతుకు చాలా ఇష్టం హరికథలు చెప్పే అంజనదాసు శిష్యుడై ఆయన బృందంలో చేరినాడు హనుమంతు బతుకుజట్క కోసం ఉద్యోగానికి హైదరాబాద్ చేరాడు ప్రభుత్వ కార్యాలయంలో అటెండర్ గా పనిచేశారు ఆర్య సమాజం వైపు ఆకర్షితువై కార్యకర్తగా పనిచేసిన తెలంగాణ ఉద్యమంలో విద్య పెద్దగా లేదు ఆనాడు చదువుకు అవకాశాలు వీధి బడిలో ఉర్దూ తెలుగు భాష నేర్చుకున్నాడు శతకాలు కీర్తనలు సీసా కంద పద్యాలు కంఠస్థం చేసినారు బాల్యంలో యక్షగానాలు కీర్తనలు భజన లాంటి కళారూపాలంటే ఆసక్తి ఉండేది అందుకే యక్ష దానాల్లో పాత్రులు ధరించినాడు గొంతు తిప్పాడటం నేర్చుకున్నాడు చిన్నతనం నుండి నాటకాలపై ఆసక్తిని పెంచుకున్నాడు హనుమంతుకు ప్రజా కళారూపమైన హరికథ బుర్రకథ యక్షగానాలీ తెలంగాణ సాయుధ పోరాటానికి ప్రచార సాధనాలు ఉపయోగపడ్డాయి ఆయన బుర్రకథ చెబితే ఆనాడు గడ్డిపోచ కూడా యుద్ధానికి సిద్ధమయ్యేదని జనంలో ప్రచారం బలంగా ఉండేది హైదరాబాద్ సంస్థానంలో జరిగిన అనేక అక్రమాలకు భూస్వాముల దురాచారాలకు దొరలు దౌర్జన్యాలకు బుర్రకథలు రూపంలో చాటి చెప్పినాడు విచిత్ర విశేషాలు గొల్ల సుద్దులు లత్కోర్ షాప్ బుడబుక్కలు ఫకీర్ వేషం సాధువు మొదలైన కళారూపాల ద్వారా పీడిత వర్గాల మాధల్ని భావాన్ని వ్యక్తీకరించినాడు కమ్యూనిస్టు పార్టీ జల సభ్యునిగా చేరి తన పాటల ద్వారా ప్రజల్ని ఉత్తేజితోల్ని చేశారు భువనగిరిలో జనవరి 11న ఆంధ్ర మహాసభకు అనుమంతు వాలంటీర్ గా పనిచేశాడు ఆ మహాసభ ప్రభావంతో సుద్దాల గ్రామంలో సంఘం స్థాపించిన ఈ సంఘ ఆధ్వర్యంలో ఆందోళనలు తిరుగుబాటు పోరాటాలు మొదలైనవి సంఘం పెట్టి పాటలు కట్టి ప్రజల్ని ఉద్దేక పరుస్తున్నాడని హనుమంతు పై నిజాం ప్రభుత్వం అరెస్టు వారిని జారీ చేసింది అప్పుడే హనుమంత అజ్ఞాతవాసంలోకి వెళ్లాల్సి వచ్చింది ఆ రోజుల్లో ఉపన్యాసాల కంటే పార్టీ జనంలోకి బాగా చర్చకు పోయేది వాటి జనంలో చైతన్యాన్ని కలిగించేది వ్యక్తి చాకిరీ విధానాన్ని వ్యతిరేకిస్తూ దొరల దౌర్జన్యాలను నిరసిస్తూ అనేక పాటలు రాశారు ఇవన్నీ వీర తెలంగాణ పేరుతో అచ్చువయ్యాయి అపారమైన ఆత్మవిశ్వాసం అలుపెరుగని వీరాభిషేకం ఆయన పాటకు బలాన్ని బలగాని సమకూర్చింది నిరంకుషత్వానికి వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ సాయుధ పోరాటం ఆనాడు ఎందరు కవులుగా నాయకులూగా ఉద్యమకారులుగా తయారు చేసింది భూమి కోసం గుప్తి కోసం బానిత జన విముక్తి కోసం జరిగిన ఈ పోరాట అంతర్జాతీయ స్థాయిలోనే ఒక గుర్తింపును తెచ్చిపెట్టింది చారిత్రాత్మకంగా జరిగిన ఈ సాధన పోరాటంలో తెలంగాణ ప్రాంతాలకు చెందిన నాలుగువేల మంది ప్రజలు ప్రాణ త్యాగాలు చేస్తే ఇందులో సగం మంది నల్గొండ జిల్లా వారైనా అంటే ఆ సాయిధ పోరాటంలో ఆ జిల్లా పాత్ర ఎంతటిదో అర్థం




చేసుకోవచ్చు ప్రాణ త్యాగాలు కాకుండా సాయుధ పోరాటానికి ఇరుసున్న పనిచేసే గొప్ప నాయకత్వాన్ని తిరుగులేని ధైర్యాన్ని ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించ చేసి ప్రజ ల్ని గెరిల్లా పోరాట విహారపు కూడా సిద్ధం చేసింది రాజపేట మండలం రేణిగుంటలో కమ్యూనిస్టుల గ్రామసభ మాభూమి నాటకం గొల్ల సుద్దులు ప్రదర్శనలు చేస్తున్నారు అక్కడ సుద్దాల హనుమంతుతో పాటు ఆరుట్ల రామచంద్రారెడ్డి ఆరుట్ల కమలాదేవి కూరారం రామ్ రెడ్డి రేణిగుంట రాంరెడ్డి ఎలుకపల్లి యాదగిరి లో ఉన్న గ్రామసభను చెదరగొట్టేందుకు నిజం మూకలు వస్తున్నాయని బాల కళాకారులు సమాచారాన్ని చేరవేశారు దీనితో సభలో ఉన్నవారు చెట్టుకొకరు పుట్టుకకు పారిపోతున్న క్రమంలో ఓ ముసలామె చేతిలో ఉన్న కర్రను సుద్దాల హనుమంతు అందుకుని భూమిపై కర్రను కొడుతూ 1000 దెబ్బకు దెబ్బ అంటూ ప్రజల్లో మనో ధైర్యాన్ని నింపినాడు దీంతో అంతా కలిసి నిజం సైన్యాన్ని ఊరి పేరు మరణము ఒక చేతితో పెన్ను మరో చేత్తో గన్ను పట్టుకొని పోరాటంలో పాల్గొన్న వీర సేనాని హనుమంతు జానపద కళారూపాలకు జీవం పోసి అనేక పాటలను ప్రజలకు అందించిన సుద్దాల హనుమంతు క్యాన్సర్ వ్యాధితో పది అక్టోబర్ 1982 రోజుల అమరుడయ్యాడు ఈరోజు సుద్దాల హనుమంతు గారికి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజాసేవకుడు బిసి ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య పూర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత టీచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బీసీఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం మరియు 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ గారిచే శ్రమ శక్తి అవార్డు పొందిన కర్నాటి మనోహర్ వైశ్యులం మీ అందరివాడు వీకరణాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగని యోధుడు బిసి ఉద్యమ నాయకుడు మీ అందరికీ సుపరిచితుడు మీ అభిమాన నాయకుడు మీ కర్నాటి

## ద్వారకానాథ్ కోట్నిస్ గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు ఘన నివాళులర్పిస్తూ కర్నాటి మనోహర్



ద్వారకానాథ్ కోట్నేస్ గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం జననము 10 అక్టోబర్ 1910 రోజున సోలాపూర్ లో జన్మించినాడు మహారాష్ట్ర భారతదేశం మరణము, 9 డిసెంబర్ 1942 చైనాలో చైనీస్ పిన్నీస్ కె తుహిదా దేవనగిరి 1938 లో జరిగిన రెండవ సీను జపనీస్ యుద్ధంలో వైద్య సేవలు అందించినందుకు చైనాకు వెళ్ళిన ఐదుగురు భారతీయ వైద్యులు ఒకరు పట్టుదల అంకిత భావాలకు పేరుగాంచిన వ్యక్తి గానే కాక భారత చైనా మైత్రికి సహకారానికి చిహ్నంగా నిలిచినాడు జననము 10 అక్టోబర్ 19 సోలాపూర్ మహారాష్ట్ర భారతదేశం మరణము 9 డిసెంబర్ 1942 వయసు 32 సంవత్సరంలో మరణ స్థలం చైనా పూర్వ విద్యార్థి బొంబై విశ్వవిద్యాలయం వృత్తి వైద్యులు జీవిత సహచరి గోవు క్రింద సంతానము ఎన్ హుయ 1942 1967 మరణం తల్లితండ్రులు అయిన డాక్టర్ నార్మల్ తో పాటుగా కోట్ని చైనీయుల నుంచి గౌరవం పొందినాడు ఏప్రిల్ 2005లో చైనీయులు స్మరించుకునే కింగ్ వింగ్ పండుగ రోజున వారిద్దరి సమాధులు పూర్తిగా చీనా ప్రజలు విరాళ మెచ్చిన పూలతో నింపి అలంకరించినారు డాక్టర్ కోట్నేస్ 10 అక్టోబర్ 19 రోజున మహారాష్ట్ర సోలాపూర్ లో ఒక మరాఠీ గౌడ్ సరస్వత్ బ్రాహ్మణ కుటుంబంలో ఎనిమిది మంది సంతానంలో రెండవ వాడిగా కోట్ నెస్ జన్మించినాడు ఆయన తండ్రి మధ్యతరగతి గుమస్తా బొంబాయి విశ్వవిద్యాలయానికి చెందిన వైద్య విద్య అభ్యసించినాడు డాక్టర్ కోట్నిస్ జయంతి వైద్య విద్య ముగించుకొని మరింత ఉన్నత చదువుల కోసం తహతలాడిన ఒక సాధారణ మధ్యతరగతి భారతీయ యువకుడు ఈ విధంగా ఒకచైన సమాజపు జానపద కథానాయకుడి స్థాయికి చేరుకున్నాడు ఈ ప్రశ్నకు జవాబే డాక్టర్ ద్వారకానాథ్ శాంతారామ్ కోట్లిస్ జీవితం ఆయన జీవించింది 32 సంవత్సరాలు చైనాలో వైద్య సేవలు అందించండి ఐదేళ్లు కానీ ఇప్పటికీ చైనా ప్రజలకు ఆయన కాచి హువా అంటే చైనా సద్గురు దాముడు అని గొప్ప అంతర్జాతీయ సంఘీభావానికి రెండు ప్రాచీన నాగరికతల మధ్య స్నేహానికి డాక్టర్ కోర్ట్ ప్లీజ్ జీవితం ఒక ప్రతీక 2010 నాటికి అక్టోబర్ 10 నాటికి ఆయన పుట్టి 100 సంవత్సరాలవుతుంది 19 అక్టోబర్ 10న మహారాష్ట్ర సోలాపూర్ లో ఒక మధ్య తరగతి గుమస్తా కుటుంబంలో ఏనుగురి బిడ్డలలో రెండవ వాడిగా కోట్ని జన్మించినాడు సామ్రాజ్యవాదుల చర నుంచి విముక్తి కోసం భారత చైనాలు రెండు వివిధ నేపథ్యాలలో పోరాటాలు చేస్తున్న రోజులు అవి రెండవ ప్రపంచ యుద్ధానికి ముందు కాలం జపాన్ దురకమరోలు ఎదుర్కొంటూ కానీ మీరు ఎరుగని మానవ విశాదాలతో చైనా తల్లి చైనా కమ్యూనిస్టు సేన అని జనరల్ చోటే భారత సహాయాన్ని ఆర్తిస్తూ నెహ్రూ ఒక ఉత్తరం రాశాడు సుభాష్ చంద్రబోస్ అధ్యక్షతన ఉన్న కాంగ్రెస్ ఆ ఉత్తరానికి స్పందించి ఒక వైద్య బృందాన్ని చైనాకు పంపండి ఒక ప్రకటన చేసింది అప్పుడే 1936లో వైద్య పట్టా తీసుకున్న కోర్టిన్స్కు పరిపర ఆలోచన ఉన్నాయి సర్జరీలో గొప్ప ప్రావీణ్యం సంపాదించాలని ఉండేది అందుకోసం రెడియం బరో పోవాలా బొంబాయిలోనే చదవాల ఇందుకోసం డబ్బులు ఏరా సర్దుబాటు చేసుకోవాలి లేదా ప్రాక్టీస్ పెట్టి స్థిరపడి పెళ్లి చేసుకోవాలా ఇవి 26 ఏళ్ల ఆ యువ వైద్యుడు ఆలోచనలు కానీ ఏ చారిత్రాత్మక శక్తుల ప్రభావం వలన కోట్ని చైనా వెళ్లేందుకు దరఖాస్తు చేసుకున్నాడు ఐదుగురు వైద్యుల బృందం ఎంపిక అయితే సేవలు అందించిన డాక్టర్ మోహన్లాల్ అటల్ ఈ బృంద నాయకుడు నాగపూర్ లో ప్రఖ్యాత సర్జన్ గా ఉన్న 60 సంవత్సరాల డాక్టర్ ఎం ఆర్ చోల్కర్ ఉపనాయకుడు డాక్టర్ దేవ్ అనే ముఖర్జీ డాక్టర్ విజయ్ కుమార్ బస్సు డాక్టర్ కోట్ న్యూస్ ఈ బృందంలో సభ్యులు భారత చైనా దేశాలు దాస్య బంధాలు తెంచుకునే వరకు పోరాటం ఆపేది లేదని బ్రిటిష్ జపాన్ దేశాలను హెచ్చరిస్తూ శ్రీమతి సరోజినీ నాయుడు వీడుకోలు ప్రసంగం చేసిన తర్వాత అంటే 1938 సెప్టెంబర్ ఒకటవ తేదీన డాక్టర్ కోట్ ఇస్ బృందం బొంబాయి నుంచి సముద్ర యానం ద్వారా చైనాకు బయలుదేరింది డాక్టర్ కోట్ నెస్కు ఆది తిరిగి ప్రయాణం ఈరోజు డాక్టర్ కోట్నేస్ గారి జయంతి సందర్భంగా వారికి అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బిసి ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గ భారత ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవాధ్యక్షుడు మరియు బిసిఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం మరియు 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తండా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు పొందిన కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరి వాడు మీ కర్నాటి అలుపెరుగనియోధుడు బిసి ఉద్యమ నాయక ుడు మీ అందరికీ సుపరిచితుడు మీ అభిమాన నాయకుడు మీ కర్నాటి

## జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌కు టీఎన్జీవోస్ నాయకుల జన్మదిన శుభాకాంక్షలు

**మహాన్ న్యూస్ సంగారెడ్డి ప్రతినిధి సంగారెడ్డి, అక్టోబర్ 10:** సంగారెడ్డి జిల్లా కలెక్టర్ శ్రీ ప్రతీక్ జైన్, ఐఏఎస్ గారికి టీఎన్జీవోస్ సంఘం జిల్లా నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ జావిద్ అలీ, జిల్లా కార్యదర్శి వేల్పూరు రవి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీ ప్రతీక్ జైన్ గారు టీఎన్జీవోస్ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. ఈ సందర్భంగా టీఎన్జీవోస్ నాయకులు మాట్లాడుతూ, జిల్లా అభివృద్ధి కోసం కలెక్టర్ చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో, ప్రభుత్వ సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడంలో ఆయన మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని, ప్రజలకు నిరంతరం సేవలందిస్తూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో కలెక్టర్ మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని వారు మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమం, ఉద్యోగుల సమస్యల పరిష్కారం, ప్రజాప్రయోజన కార్యక్రమాల అమలులో జిల్లా యంత్రాంగానికి టీఎన్జీవోస్ సంఘం ఎల్లప్పుడూ సహకరిస్తుందని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ అధ్యక్షులు కసిని శ్రీకాంత్, వెంకట్ రెడ్డి, కోశాధికారి శ్రీనివాస్, షకీల్, యాదవ రెడ్డి, శాంతి కుమార్, జగన్, సాగర్, మహమ్మద్ షరీఫ్, భూపాల్ గౌడ్ తదితర ఉద్యోగులు పాల్గొన్నారు





మహాన్ న్యూస్

# రతన్ టాటా గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్

రతన్ టాటా గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం జననము 28 డిసెంబర్ 1937 రోజున జన్మించినాడు మరణము, 9 అక్టోబర్ 2024 రోజున ఒక భారతీయ పారిశ్రామికవేత్త మరియు దాత ఆయన 1991 నుండి 2012 వరకు టాటా గ్రూప్ మరియు టాటా సన్స్ చైర్మన్గా పని చేసినాడు మరియు అక్టోబర్ 2016 నుండి ఫిబ్రవరి 2017 వరకు తాత్కాలిక చైర్మన్ గా పని చేసినాడు మరి అక్టోబర్ 2016 నుండి ఫిబ్రవరి 2017 వరకు తాత్కాలిక చైర్మన్ పదవి నిర్వహించినాడు 2000 లో ఆయన భారత దేశంలో మూడవ అత్యున్నత పౌర పురస్కారమైన పద్మభూషన్ను ఆ తర్వాత 2008లో దేశంలో రెండో అత్యున్నత పౌర పురస్కారమైన పద్మ విభజిషను అందుకున్నాడు వ్యక్తిగత వివరాలు 28 డిసెంబర్ 1937 రోజున రతన్ టాటా గారు జన్మించారు బొంబాయి ప్రెసిడెన్సి బ్రిటిష్ ఇండియా ప్రస్తుతం బొంబాయి మహారాష్ట్ర భారతదేశం మరణము, 9 అక్టోబర్ 2024 రోజున వయస్సు 86 సంవత్సరములు ముంబై మహారాష్ట్ర భారతదేశం సంబంధాలు టాటా కుటుంబం తల్లిదండ్రులు నావల్ టాటా తండ్రి సోనీ కమిషనర్ తల్లి విద్య కార్నల్ విశ్వవిద్యాలయం బి ఆర్చ్ హార్వర్డ్ బిజినెస్ స్కూల్ అధునాతన నిర్వహణ కార్యక్రమం వృత్తి పారిశ్రామికవేత్త పరోపకారి అవార్డులు ఆర్డర్ ఆఫ్ ఆస్ట్రేలియా 20 23 అస్సాం బై బౌ 2021 ఆర్డర్ ఆఫ్ ది బ్రిటిష్ ఎంపైర్ యొక్క గౌరవనీత్ గ్రాండ్ క్రాస్ 2014 ఆర్డర్ ఆఫ్ ది బ్రిటిష్ ఎంపైర్ గౌరవ నైట్ కమాండర్ 2009 భూషణ్ 2008 మహారాష్ట్ర భూషణ్ 2006 పద్మ విభూషణ్ 2000 రతన్ టాటా గ్రూప్ వ్యవస్థాపకుడైన జంషెడ్ జి టాటా కుమారుడైన రతన్జి టాటా దత్తత తీసుకున్న నావల్ టాటా కుమారుడు అతను కారణాలు యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఆర్కిటెక్చర్ నుండి ఆర్కిటెక్చర్లు బ్యాచిలర్ డిగ్రీ తో పట్టా బద్రుడయ్యాడు అతను 1975లో హార్వర్డ్ బిజినెస్ స్కూల్ అడ్వాన్స్డ్ మేనేజ్మెంట్ ప్రోగ్రాం కూడా హాజరయ్యాడు అతను 1962లో టాటా గ్రూప్ లో చేరినాడు టాటా స్టీల్ షాప్ ఫ్లోర్లో తన వృత్తిని ప్రారంభించాడు తర్వాత 1991లో జేఆర్డీ టాటా పదవి విరమణ చేసిన తర్వాత అతను టాటా సన్స్ చైర్మన్గా ఆయన స్థానాన్ని భర్తీ చేసినాడు అతని పదవీకాలంలో టాటాను ప్రధానంగా భారత దేశ కేంద్రీకృత సమూహం నుండి ప్రపంచ వ్యాపారంగా మార్చే ప్రయత్నంలో టాటా గ్రూప్ టేట్లి జాగ్వార్ ల్యాండ్ రోవర్ మరియు కోరస్లను కొనుగోలు చేసింది తన పదవీకాలంలో టాటా ప్రధానంగా వ్యక్తిగత హోదాలో 40 కి పైగా స్టార్టప్లతో పెట్టుబడి పెట్టారు అదనంగా తన సొంత క్యాపిటల్ అడ్వైజర్ ద్వారా కూడా పెట్టుబడులు పెట్టినారు రతన్ టాటా నావెల్ 1937 డిసెంబర్ 28 తేదీన బ్రిటిష్ రాజ్ కాలంలో బొంబాయిలో పూర్వపు బొంబాయి ఒక పార్సి కుటుంబంలో జన్మించినాడు అతను నావల్ టాటా సూరత్లో జన్మించి తర్వాత టాటా కుటుంబంలోకి దత్తత తీసుకోబడ్డాడు మరియు సోను టాటా గ్రూప్ వ్యవస్థాపకుడు జంషెడ్ టాటా మేనకోడలు కుమారుడు టాటా యొక్క జీవ సంబంధమైన తాత హార్మోస్ట్ ట్రీ టాటా రక్తసంబంధమైన ద్వారా టాటా కుటుంబ సభ్యులు 1948లో టాటాకు పది సంవత్సరాల వయసు ఉన్నప్పుడు అతని తల్లితండ్రులు విడిపోయినారు. మరియు తరువాత అతను తన అమ్మమ్మ మరియు రతన్జి టాటా వితంతువు అయిన నవాజ్ భాయ్ టాటా చే పెంపబడి దత్తత తీసుకోబడ్డాడు అతని సవతి తల్లి సీమోన్ టాటా తో నాగోల్ టాటా యొక్క రెండవ వివాహం నుండి ఒక సవతి సోదరుడు నోయల్ టాటా మరియు అతని తల్లి రెండవ వివాహం నుండి షిరిడి మరియు డిన్న జిజి బాయ్ అనే ఇద్దరు చవతి సోదరిమణులు ఉన్నారు టాటా ఎనిమిదవ తరగతి వరకు బొంబాయి లోని ఛాంపియన్ స్కూల్లో చదువుకున్నాడు ఆ తరువాత ఆయన ముంబైలోని కీతడ్రన్ అండ్ జాన్ కామన్స్ హై స్కూల్లో మరియు న్యూయార్క్ లోని రివర్ డైల్ కంట్రీ స్కూల్లో తన చదవులు కొనసాగించడం అక్కడి నుండి ఆయన 1955లో పట్టబద్రులయ్యాడు తర్వాత టాటా కార్నల్ విశ్వవిద్యాలయంలో చేరాడు అక్కడి నుండి ఆయన 1962లో ఆర్కిటెక్చర్ లో బ్యాచ్లర్ డిగ్రీలో పట్టభద్రుడు అయ్యాడు కార్నెర్లో ఉన్నప్పుడు టాటా ఆల్ఫా సిగ్మాపై ప్రార్టీతోని సభ్యుడు అయ్యాడు 975లో టాటా హార్వార్డ్ బిజినెస్ స్కూల్లో అడ్వాన్స్డ్ మేనేజ్మెంట్ ప్రోగ్రాంలో చేరినాడు 2008లో టాటా కార్ నేలకు 50 మిలియన్ విరాళం ఇచ్చి ఆ విశ్వవిద్యాలయ చరిత్రలో అతిపెద్ద అంతర్జాతీయ దాతగా నిలిచినాడు విశ్వవిద్యాలయానికి కూడా 50 మిలియన్ డాలర్లను విరాళంగా ఇచ్చినాడు ఒక ఎగ్జిక్యూటివ్ కేంద్రాన్ని స్థాపించడానికి దీనిని ఇప్పుడు టాటా హాల్ అని పిలుస్తారు ఇది ప్రతి సంవత్సరం 9 మందికిపైగా ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ విద్యార్థులకు మద్దతిస్తుంది టాటా ఎప్పుడు పెళ్లి చేసుకోలేదు మరియు అతనికి పిల్లలు లేరు 2011లో అతను ఇలా పేర్కొన్నారు నేను నాలుగు సార్లు పెళ్లికి దగ్గరగా వచ్చాను మరియు ప్రతిసారి భయం వల్ల లేదా మరి ఏదైనా కారణం వల్ల వెనక్కి తగ్గినాను టాటా పరిస్థితి విషమంగా ఉండటంతో బ్రిడ్జ్ క్యాండీ ఆసుపత్రిలో చేర్పించారు మరియు ఇంటెన్సీ కేరళ




ఉన్నారు ఆయన, 9 అక్టోబర్ 2024 రెండు గంటల 30 నిమిషాలకు వైయస్సుకు సంబంధిత సమస్యల కారణంగా 86 సంవత్సరాల వయసులో అక్కడే మరణించినాడు ఆయన మరణం తర్వాత మహారాష్ట్ర ప్రభుత్వం మరియు ఝార్ఖండ్ ప్రభుత్వం ఒకరోజు సంతాప దినాలను ప్రకటించింది అక్టోబర్ 10న టాటాకు ప్రభుత్వ లాంఛనాలతో అంతక్రియలు జరిపించినారు అతని అంత్యక్రియలు పర్లీలోని వార్షి స్మశాన వాటికలో జరిగినాయి అతని అంత్యక్రియ సమయంలో అతనికి సైనికం మరియు 21 సెల్యూట్ లు సమర్పించినారు బొంబాయి పోలీసు లు లాంచనప్రాయంగా గౌరవ వందనం సమర్పించినారు మరియు అతని భౌతికకాయాన్ని భారత జెండాతో చుట్టినారు అతని మరణ అనంతరం టాటా తన వీలునామా ద్వారా పదివేల కోట్లు 100 బిలియన్లు లేదా ఒక బిలియన్లకు సమానం విరాళంగా ఇచ్చినాడు ఇందులో అతని శిష్యుడు శాంతాను నాయుడు కూడా ఉన్నారు. ఈరోజు రతన్ టాటా గారి వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజాసేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవాధ్యక్షుడు మరియు 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమ శక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగనియోధుడు బిసి ఉద్యమ నాయకుడు మీ అందరికీ సుపరిచితుడు మీ అభిమాన నాయకుడు మీ కర్నాటి

# 20 26 సెప్టెంబర్ 30 బుధవారం సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ప్రజా పాలన ప్రగతి బాట కార్యక్రమంలో పాల్గొన్న యువ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారి ప్రసంగంలో



సెప్టెంబర్ 30 బుధవారం సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ప్రజా పాలన ప్రగతి బాట కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించిన తెలంగాణ యువ ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారు వారి యొక్క ప్రసంగంలో మా పద్మశాలి సమాజం కోసం నేత సమాజం కోసం మా చేనేత సమాజం కోసం వారు పూర్తిగా మా సమాజానికి వారి మద్దతును సంపూర్ణంగా ప్రకటించినందుకు ధన్యవాదాలు శుభాకాంక్షలు శుభాభివందనాలు తెలుపుతూ కర్నాటి మనోహర్ మరి ఈ కార్యక్రమంలో ముఖ్య మంత్రి గారు ముఖ్యంగా సిరిసిల్ల నేత కార్మికుల కోసం ఇది సిరిసిల్ల కాదు గతంలో పరిపాలించిన వారు ఉరి శిల్లగా మార్చిన పాలకులు అని వారి ప్రసంగంలో ప్రసంగించడం జరిగింది మరి ఈ కార్యక్రమంలో తెలంగాణ జాతిపితగా పిలవబడు మా పద్మశాలి ముద్దుబిడ్డ తెలంగాణ కోసం వారి జీవితాన్ని అర్పితం చేసిన కొండా లక్ష్మణ్ బాపూజీ గారి గురించి వారి ప్రసంగంలో చాలా చక్కగా వివరించడం జరిగింది. మా బాపూజీ గారు వారి వయస్సును కూడా లెక్కచేయకుండా తన 97 సంవత్సరాల వయస్సును కూడా లెక్కచేయకుండా ఎముకలు కొరికే చలిలో జంతర్ మంతర్ వద్ద తెలంగాణ కోసం నిరాహార దీక్ష చేసిన ముద్దుబిడ్డ మా కొండ లక్ష్మణ్ బాపూజీ గారు మరియు కొండా లక్ష్మణ్ లక్ష్మణ్ బాపూజీ గారి కుటుంబంలో ఒకరికి గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ అభ్యర్థిగా తెలంగాణ రాష్ట్రం తరపున ఇవ్వడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఆ ప్రసంగంలో వారు చేసిన వాగ్దానం ప్రకారం స్వర్గీయ కొండ లక్ష్మణ్ బాపూజీ గారి ఏకైక కూతురు డాక్టర్ కొండా పవిత్ర గారికి గవర్నర్ కోటాలో నామినేటెడ్ ఎమ్మెల్సీగా ఇవ్వడానికి వారు చేసిన వాగ్దానం ప్రకారంగా ఇప్పుడు కొండా లక్ష్మణ్ బాపూజీ కుటుంబంలో డాక్టర్ పవిత్ర గారి కుటుంబ వివరాలను సేకరిస్తున్న తెలంగాణ ప్రభుత్వ అధికారులు మరియు గౌరవ ముఖ్యమంత్రివర్యులు మా పద్మశాలి సమాజం తరపున మా నేత సమాజం తరపున మా చేనేత సమాజం తరపున మీకు అభినందనలు శుభాకాంక్షలు ఎందుకు అనగా గత పది సంవత్సరములు పరిపాలించిన పెద్దలు కనీసం మా పద్మశాలి జాతిని ఉచ్చరించడానికి వారు ఇష్టపడలేదు ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి హాయంలో ప్రస్తుతం తెలంగాణలో మా పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన వారికి మూడు జిల్లాల డిసిసి అధ్యక్షులుగా నియమించినందుకు మరియు రెండు కార్పొరేషన్ చైర్మన్ పదవులు ఇచ్చినందుకు మరియు ప్రస్తుతం కొండా లక్ష్మణ్ బాపూజీ గారి కూతురుకు ఎమ్మెల్సీ ఇవ్వడం అనేది మా సామాజిక వర్గానికి మా పద్మశాలి కులానికి ఆత్మగౌరవంగా మేము ఆరాధిస్తున్నాము ముఖ్యమంత్రి గారికి అభినందనలు తెలుపుతూ కర్నాటి మనోహర్ మహేశ్వరం బీసీ ఉద్యమ నాయకుడు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు మీ కర్నాటి

# ఆర్టీసీ గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఎంప్లాయిస్ యూనియన్ కూటమి ఘన విజయం.!

**4,580 ఓట్ల భారీ మెజారిటీతో**

**ఎంప్లాయీస్ యూనియన్ జయకేతనం**

**అధికార పార్టీ బలపరిచిన టీడబ్ల్యూయూ కూటమికి పరాభవం**

**బస్‌భవన్ వద్ద అంబరాన్నంటిన జేఏసీ గెలుపు సంబురాలు**

**కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చే బాధ్యత మాది: ఈయూ ప్రధాన కార్యదర్శి ఈదురు వెంకన్న**

**మహాన్ న్యూస్ అక్టోబర్ 11** తెలంగాణ : తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఎంప్లాయిస్ యూనియన్ (ఈయూ) నేతృత్వంలోని జేఏసీ కూటమి తిరుగులేని విజయం సాధించింది. ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ (ఈయూ), తెలంగాణ మజ్దూర్ యూనియన్ (టీఎంయూ), నేషనల్ మజ్దూర్ యూనియన్ (ఎన్ఎంయూ) కూటమిగా ఏర్పడి బరిలోకి దిగగా, ఆర్టీసీ కార్మికులు ఏకపక్షంగా పట్టం కట్టారు. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ఈ ఎన్నికల్లో అధికార పార్టీ అండదండలతో పోటీ పడిన తెలంగాణ ఆర్టీసీ వర్కర్స్ యూనియన్ (టీడబ్ల్యూయూ) కూటమి ఘోర పరాజయం పాలైంది. మొత్తం పోలైన ఓట్లలో ఈయూ కూటమికి 18,250 ఓట్లు రాగా, సమీప ప్రత్యర్థి టీడబ్ల్యూయూ కూటమికి 13,670 ఓట్లు దక్కాయి. దీంతో ఈయూ కూటమి 4,580 ఓట్ల భారీ మెజారిటీతో ఘన విజయం సాధించి సంస్థలో తిరుగులేని గుర్తింపు సంఘంగా అవతరించింది. ఈ ఎన్నికల్లో ముఖ్యంగా గ్రేటర్ హైదరాబాద్ జోన్ పరిధిలోని హైదరాబాద్, సికింద్రాబాద్‌తో పాటు ఉమ్మడి నిజామాబాద్, అదిలాబాద్ రీజియన్లలో ఈయూ కూటమి భారీ ఆధిక్యాన్ని కనబరిచింది. కాగా... ఎన్నికల ఫలితాలను ఈ నెల 14, 15 తేదీల్లో పోస్టల్ బ్యాలెట్ ముగిసిన తర్వాత ఈ నెల 17న అధికారికంగా ప్రకటించనున్నారు. కాగా... పోస్టల్ బ్యాలెట్ కేవలం నామమాత్రమే కావడంతో ఫలితాల అధికార ప్రకటన నామమాత్రమేనని అధికారులు తెలిపారు. లి బస్‌భవన్ వద్ద జేఏసీ ఆధ్వర్యంలో సంబురాలు.! చారిత్రాత్మక విజయం సాధించిన సందర్భంగా శనివారం



హైదరాబాద్‌లోని బస్‌భవన్ వద్ద జేఏసీ ఆధ్వర్యంలో కార్మికులు, నాయకులు భారీ ఎత్తున గెలుపు సంబురాలు నిర్వహించారు. రంగులు చల్లుకుంటూ, బాణాసంచా కాల్చి, డప్పు చప్పుళ్లతో హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో ఈయూ, టీఎంయూ, ఎన్ఎంయూ నేతలు, పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈయూ ప్రధాన కార్యదర్శి ఈదురు వెంకన్న మీడియాతో మాట్లాడుతూ, ఇది నాయకుల విజయం కాదని, యావత్ ఆర్టీసీ కార్మిక వర్గం సాధించిన విజయమని స్పష్టం చేశారు. గడిచిన పదేళ్లుగా సంస్థలో ఎన్నికలు నిర్వహించకపోవడంతో కార్మికులు తమ హక్కులను గళమెత్తలేకపోయారని, ఇప్పుడు లభించిన అవకాశంతో కార్మికులు తమ సంపూర్ణ విశ్వాసాన్ని కూటమిపై ఉంచారని తెలిపారు. ప్రత్యేకంగా మహిళా కండక్టర్లు, ఉద్యోగులు డిపో డిపోకు తిరిగి వీరనారిమణుల్లా ప్రచారం చేసి కూటమి గెలుపులో కీలక పాత్ర పోషించారని కొనియాడారు. వారి పోరాట పటిమకు, ఓటేసి గెలిపించిన ప్రతి కార్మికుడికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతూ, ఈ విజయాన్ని కార్మిక లోకానికే అంకితం చేస్తున్నట్లు ప్రకటించారు. అధికారికంగా ఫలితాల పత్రం అందగానే ముఖ్యమంత్రి, రవాణా శాఖ మంత్రి, ఉన్నతాధికారులను కలుస్తామని వెంకన్న తెలిపారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం సహా గతంలో ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని, కార్మికుల పెండింగ్ సమస్యలను పరిష్కరించేందుకు సామరస్యపూర్వకంగా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని చెప్పారు. డిపో స్థాయిల్లో కార్మికులను చిన్నచూపు చూసే ధోరణి వీడాలని, డిపో మేనేజర్లు, సూపర్‌వైజర్లు కార్మికులతో స్నేహపూర్వక వాతావరణంలో పనిచేసేలా యాజమాన్యం చొరవ చూపాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కూటమి కార్మికుల సంక్షేమానికి, సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా అండగా నిలుస్తుందని ఆయన పునరుద్ఘాటించారు. జేఏసీ నేతలు థామస్ రెడ్డి, మౌలానా తదితరులు పాల్గొన్నారు.

# పితృ అమావాస్య సందర్భంగా పితృదేవతలకు ప్రత్యేక పూజలు

**పెద్దలను స్మరించుకుంటూ బియ్యం దానం..**

**భక్తిశ్రద్ధలతో పితృ అమావాస్య వేడుకలు**



**మహాన్ న్యూస్, దుబ్బాక,అక్టోబరు 10:** సిద్దిపేట జిల్లా దుబ్బాక పట్టణ కేంద్రంలో పితృ అమావాస్య (పెత్రమాస) వేడుకలను శనివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా పురోహితులు మఠం సిద్ధిరాములు ఆధ్వర్యంలో పితృదేవతలను స్మరించుకుంటూ సంప్రదాయబద్ధంగా పూజా కార్యక్రమాలు చేపట్టారు. దుబ్బాక పట్టణంతో పాటు పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు పండితుల సమక్షంలో తమ పూర్వీకులను స్మరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.హిందూ సంప్రదాయంలో పితృదేవతలను స్మరించుకోవడానికి పితృ అమావాస్యకు విశిష్టమైన స్థానం ఉంది. ఈ రోజున తమ పూర్వీకులను గుర్తు చేసుకుంటూ వారి ఆత్మలకు శాంతి చేకూరాలని, వారి ఆశీస్సులు కుటుంబ సభ్యులపై ఉండాలని భక్తులు ప్రార్థిస్తారు. ఇందులో భాగంగా భక్తులు తమ గోత్రనామాలను తెలియజేస్తూ పండితుల ఆధ్వర్యంలో పూజలు, సంప్రదాయ ఆచారాలను నిర్వహించారు.పితృ అమావాస్యను పురస్కరించుకుని బ్రాహ్మణులకు బియ్యం దానం చేయడంతో పాటు తమకు తోచిన విధంగా దానధర్మాలు చేపట్టారు. పూర్వీకుల పేరుతో దానాలు చేయడం ద్వారా వారి పట్ల కృతజ్ఞతను చాటుకున్నారు. కుటుంబ సభ్యుల క్షేమం, ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని పితృదేవతలను ప్రార్థించారు. ఈ సందర్భంగా పట్టణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. పితృ అమావాస్య సందర్భంగా నిర్వహించే ఆచారాలు, దానధర్మాలు పూర్వీకుల పట్ల గౌరవాన్ని, కుటుంబ సంప్రదాయాల పట్ల నిబద్ధతను చాటుతాయని భక్తులు పేర్కొన్నారు. తరతరాలుగా వస్తున్న ఆచారాలను కొనసాగిస్తూ పితృదేవతలను స్మరించుకోవడం ఆనవాయితీగా వస్తోందని తెలిపారు.పితృ అమావాస్య సందర్భంగా భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి, బియ్యం దానాలు చేసి, పూర్వీకుల ఆశీస్సులు తమ కుటుంబాలపై ఉండాలని ఆకాంక్షించారు.

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY EDA. SUJATHA, PRINTED AT, H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325. PUBLISHED AT H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325. EDITOR : EDA. SUJATHA RNI NO : APTEL/2022/82921, CELL NO: 76740 77551

మహాన్ న్యూస్

# ఆర్కే నారాయణ గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు

ఆర్కే నారాయణ గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి కర్నాటి మనోహర్ మహేశ్వరం పిలువబడి రాశిపురం కృష్ణస్వామి అయ్యర్ నారాయణస్వామి గారి జయంతి 10 అక్టోబర్ 1906 రోజున మరణము 13 మే 2001 భారతీయ అరచయిత ఇతడు మాల్గుడి అనే ఒక కాల్ప ని యొక్క పట్టణాన్ని సృష్టించి దానిలోని ప్రజలు వారి వ్యవహారాల గురించి ధారావాహిక నవలలు కథలు రాశాడు ఆంగ్ల భాషలో భారత సాహిత్య రంగపు ప్రారంభ దశకు చెందిన ముగ్గురు గొప్ప రచయితలలో ఇతడు ఒకడు మూల్కు రాజ్ ఆనంద్ రాజారావును మిగిలిన ఇద్దరూ ఆంగ్ల భాషలో భారతీయ సాహిత్యాన్ని ప్రపంచానికి పరిచయం చేసిన వ్యక్తిగా ఇతనికి పేరు ఉంది ఇతను భారతదేశానికి చెందిన ఆంగ్లభాష నవల రచయితలలో ఎన్నదగిన వారిలో ఒకరు జననము 10 అక్టోబర్ 1906 రోజున చెన్నై తమిళనాడు భారతదేశం మరణము 13 మే 2001 వయస్సు 94 సంవత్సరములు మరణస్థలం చెన్నయ్ తమిళనాడు వృత్తి రచయిత జాతీయత భారతీయుడు శైలి కాల్పనిక సాహిత్యం పురాణం నాన్ ఫిక్షన్ ప్రభావితులు అలెగ్జాండర్ మేక్ కాల్ స్మిత్ తన గురువు మిత్రుడైన గ్రహం గ్రీన్ సహాయంతో నారాయన్ వెలుగులోకి వచ్చాడు ఇతను రాసిన మొదటి నాలుగు పుస్తకాలను ప్రచురించడానికి ప్రచరణ కర్తలను ఒప్పించడంలో గ్రహం గ్రీన్ ముఖ్యపాత్ర వహించినాడు వీటిలో స్వామి అండ్ ఫ్రెండ్స్ ది బ్యాచిలర్ ఆర్ట్స్ ఆఫ్ ఇంగ్లీష్ టీచర్ అనే మూడు పాక్షిక స్వీయ చరిత్ర పుస్తకాలు ఉన్నాయి 1951 సంవత్సరపు అత్యున్నత అసలైన నవలగా పేరుందిన ది ఫైనాన్షియల్ ఎఫెక్ట్ సాహిత్య అకాడమీ పురస్కారం గెలిచిన ఇతర నవలల్లో కొన్ని నవల హిందీ ఇంగ్లీష్లలో శని బాగా తీయబడింది నారాయణ రాసిన కథలలో అనేకం మాల్గుడి అనే ఒక కల్పిత పట్టణం భూమి కదా జరుగుతాయి మొదటిసారిగా ఈ ఊరు స్వామి అండ్ ఫ్రెండ్స్ నవలలలో పరిచయం చేయడమైనది ఇతని కథలు సామాజిక సంబంధాలను ఎత్తిచూపి రోజు వారు జరిగే యధార్థ సంఘటనల ద్వారా పాత్రలకు ప్రాణం పోస్తాయి వాస్తవానికి పెంచే ఒక కల్పిత పట్టణాన్ని సృష్టించి దాని ద్వారా రోజు వారి సామాన్య జీవితంలోని హాస్యాన్ని సాదాసీదాతనాన్ని బయటకు చూపి తన రచనలతో దయా మానవత్వం చూపిన విలియం ఫాక్నేస్తో ఇతడికి పోలుస్తారు నారాయణ చిన్న కథలు వ్రాసే శైలిని గైడి మోపాస శైలితో పోల్చబడుతుంది వీరిద్దరికీ కతాంశాలని తీసేయకుండా కథని కుదించే సామర్థ్యం ఉంది అయితే వచనం పద ప్రయోగాలలో చాలా సాదాగా ఉండేవాడని నారాయణ మీద విమర్శలు ఉన్నాయి 60 ఏళ్లకు పైగా అర్చనలు చేసిన నారాయణకు అనేక పురస్కారాలు గౌరవాలు అందాయి రాయల్ సొసైటీ వారి ఏసీ బెంస్ మోడల్ ను భారతదేశపు రెండవ అత్యున్నత పురస్కారమైన పద్మ విభూషణ్ పురస్కారాన్ని ఇతడు అందుకున్నాడు ఇతడు పెద్దల సభ అయిన రాజ్యసభకు నామినేటెడ్ చేయబడినాడు తొలినాళ్ళు ఆర్కే నారాయణ మద్రాసు ప్రభుత్వ చెన్నైలో జన్మించినాడు ఇతని తండ్రి ఒక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు నారాయన్ అదే పాఠశాలలో కొన్నాళ్లు చదివినాడు ఉద్యోగరీత తండ్రి తరచూ బదిలీలు అవుతూ ఉండడంతో నారాయణ తన బాల్యంలో కొన్నాళ్లు అమ్మమ్మ పార్వతీ వద్ద పెరిగినాడు ఆ సమయంలో ఒక నెమలి ఒక అల్లరి కోతి ఇతనికి ఆప్తమిత్రులుగా ఉండేవి. అమ్మమ్మ ఇతనికి కొంచెం పేరు పెట్టింది చట్టాల్లో వేరే స్థిరపడిపోయింది ఆమె నారాయణ్ కు గణితం పురాణాలు భారతీయ శాస్త్రీయ సంగీతం సంస్కృతం నేర్పించింది ఇతని తమ్ముడు ఆర్కే లక్ష్మణ్ ప్రకారం కుటుంబ సభ్యులు అందరూ సాధారణంగా ఇంగ్లీషులోనే సంభాషించేవారు నారాయణ అతనితోబుట్టువులు ఏదైనా వ్యాకరణ తప్పులు చేస్తే కుటుంబ సభ్యులు సహించేవారు కాదు అమ్మమ్మతో ఉన్నప్పుడు నారాయణ్ పురసవాకం లోని లూథరన్ మిషన్ స్కూల్ సి ఆర్ సి హై స్కూల్ క్రిస్టియన్ కాలేజీ హై స్కూల్ వంటి వాటిలో చదివినాడు నారాయణ ఒక పుస్తకాల పురుగు ప్రారంభ దశలో ఇతడు వర్డ్ హౌస్ ఆర్థర్ కోనన్ డోయల్ థామస్ ఆర్ది రాసిన పుస్తకాలని చదివినాడు నారాయణ తండ్రి మహారాజా కళాశాల ప్రాంగణంలో ఉన్న ఉన్నత పాఠశాలకు బదిలీ కావడంతో ఆయన కుటుంబమే మైసూర్కుమారి నాడు పాఠశాలలను గ్రంథాలయంలో పాటు తండ్రి స్వంత గ్రంథాలయం కూడా అందుబాటులో ఉండడంతో పుస్తకాలు చదవడంలో ఇతనికి ఆసక్తి ఏర్పడింది స్వయంగా తానే రాయటం కూడా అలవాటు చేసుకున్నాడు ఉన్నత పాఠశాల విద్యా భోగించాక నారాయణ్ విశ్వవిద్యాలయ ప్రవేశ పరీక్ష తప్పి ఇంటిలోనే చదువుకుంటూ రాసుకుంటూ ఒక సంవత్సరం గడిపి తర్వాత నైట్ 26 సంవత్సరంలో పరీక్షలు ఉత్తీర్ మైసూర్ మహారాజా కళాశాలలో చేరడం బ్యాచిలర్ పట్టా పొందడానికి నారాయణ నాలుగు సంవత్సరాలు తీసుకున్నాడు ఇది మామూలు కంటే ఒక ఏడాది ఎక్కువ మాస్టార్ డిగ్రీ చదవడం వల్ల సాహిత్యంలో ఉన్న ఆసక్తి తగ్గిపోతుందని ఒక మిత్రుడు చెప్పడంతో కొంత కాలం ఒక పాఠశాల ఉపాధ్యాయునిగా ఉద్యోగం చేశారు అయితే ప్రధాన ఉపాధ్యాయుడు ఇతడిని వ్యాయామ ఉపాధ్యాయుని స్థానంలో పనిచేయమని చెప్పినప్పుడు ఇతడ ఉద్యోగాన్ని మానేశాడు తనకు తగిన పని రచనలే అని ఈ అనుభవం వల్ల తెలుసుకొని ఇంట్లోనే ఉండి నవలలు రాయడం ప్రారంభించాడు ఇతని మొదటి రచన డెవలప్మెంట్ ఆఫ్ మారీడ్ టైం లాస్ ఆఫ్ , 17 తో సెంచరీ ఇంగ్లాండ్ అనే పుస్తక పరిచయం ఆ తర్వాత ఆన్లో ఆంగ్ల పత్రికకు కథలు రాశాడు ప్రారంభించాడు రాయడం ద్వారా సంపాదన తక్కువైనప్పటికీ మొదటి సంవత్సరం ఆయన సంపాదన 9 రూపాయల 12 అణాలు ఇతడికి ఒక స్థిరమైన జీవితం ఏర్పడింది ఇతని అవసరాలు చాలా తక్కువగా ఉండేవి అసాధారణమైన వృత్తిని ఎన్నుకున్నందుకు ఇతని కుటుంబం స్నేహితులు ఇతడే ప్రోత్సహించారు స్వామి అండ్ ఫ్రెండ్స్ నే రచించాడు ఆ నవల చదివి అతని మావయ్య ఎగతాళి చేశాడు పలు ప్రచురణ కర్తలు ఆ నవలలు తిరస్కరించారు మనదేశపు సామాజిక వాతావరణాన్ని ప్రతిపాదించే మాల్గుడి అనే ఒక పట్టణాన్ని సృష్టించినాడు బ్రిటిష్ వారి సమయములోనూ స్వాతంత్రం తరువాత ఏర్పడిన అనేక సామాజిక రాజకీయ మార్పులను పట్టి ఈ పట్టణం కూడా మార్పు వచ్చింది కాలంలో నారాయణ పక్కనే నివసిస్తున్న రాజం అనే ఒక 15 ఏళ్ల




అమ్మాయితో ప్రేమలో పడ్డాడు జాతక పరమైన ఆర్థికపరమైన అడ్డంకులు ఏర్పడిన నారాయణ ఆ అమ్మాయి తండ్రి ఆమోదం పొంది ఆమెను వివాహం చేసుకున్నాడు జస్టిస్ అనే ఒక మదరాసు పత్రిక విలేకరి అయ్యాడు అది బ్రాహ్మణేకరణ ప్రయోచారాలపై వెలసిన పత్రిక వారి పక్షాన ఒక బ్రాహ్మణ అయ్యర్ పనిచేయడం ప్రచారకర్తలకు ఉత్సాహం కలిగించింది ఈ ఉద్యోగం ద్వారా ఇతని అనేక రకాల ప్రజలు సమస్యలతో పరిచయం ఏర్పడింది అంతకుముందు నారాయణస్వామి అండ్ ఫ్రెండ్స్ నవల వ్రాత ప్రతిని ఆక్స్వాడ్ లోనే ఒక మిత్రుడికి పంపాడు ఆ మిత్రుడు ప్రతిని గ్రహం గ్రీన్ కు పంపించినాడు గ్రీన్ ఆ పుస్తకాన్ని తన ప్రచురణ కర్తగా సిఫారు చేస్తే ఆ పుస్తకం చివరికి 1935లో ముద్రించబడింది ఆంగ్ల పాఠకులకు సులువుగా ఉండే విధంగా పేరుని క్లుప్తంగా చేసుకోమని నారాయణకు గ్రీన్ సలహా ఇచ్చాడు ఈ నవల గురించి సానుకూల విమర్శలు వచ్చినప్పటికీ అమ్మకాలు మాత్రం తక్కువగానే ఉంది నారాయణ తరువాతే నవల ది బ్యాచిలర్ పార్ట్స్ 1937 గుంత వరకు ఇతని కళాశాల అనుభవం స్ఫూర్తితో వ్రాయబడింది ఒక తిరగబడే బాలుడు ఒక సర్దుకోగలై ఎదిగిన వ్యక్తిగా మార్పు చెందే పరిస్థితిని గురించి ఈ నవల వారినిస్తుంది ఈ నవల కూడా గ్రీన్ సిఫారసుతో మరో రచన కర్తకే పరిశీలించబడింది ఇతడు రాసిన మూడో నవల ది డార్క్ రూమ్ 1938లో గ్రహస్థ సంసారిక జీవిత కాలంలోనే అపశృతుల గురించి వివాహ సంబంధంలో మగవాడిని హింసించే వాడినిగా స్త్రీని బాధితురాలుగా చిత్రీకరించబడింది ఈరోజు ఆర్కే నారాయణ గారి జయంతి సందర్భంగా వారికి అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గ భారత ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బీసీఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం మరియు 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు పొందిన కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగనియోధుడు బిసి ఉద్యమ నాయకుడు మీ అందరికీ సుపరిచితుడు మీ అభిమాన నాయకుడు మీ కర్నాటి

## మహేందర్‌రెడ్డి కుటుంబానికి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ పరామర్శ



**మహాన్ న్యూస్, దుబ్బాక,అక్టోబరు 10:** దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని చెల్లాపూర్ వార్డుకు చెందిన బీజేపీ బూత్ అధ్యక్షుడు సత్తు మహేందర్‌రెడ్డి ఇటీవల అకాల మరణం చెందారు.విషయం తెలుసుకున్న రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వేణు మాధవ్, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుడు మహేందర్‌రెడ్డి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సత్తు తిరుమల్‌రెడ్డికి సోదరుడు.ఈ సందర్భంగా లీగల్ సెల్ జిల్లా కో కన్వీనర్ భూమిరెడ్డి, కిసాన్ మోర్చా సోషల్ మీడియా ఇంచార్జ్ తిరుపతి,జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి లు బీజేపీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## టేకు చెట్టు కర్రలో వినిపించిన ఘంటానాదం..



వెంటనే దుర్గాదేవి విగ్రహం ప్రతిస్థాపన. మహన్ న్యూస్ తెలుగు దినపత్రిక. తేది: 10-10-2026. కుబీర్ మండల ప్రతినిధి మచ్చల మధు. నిర్మల్ జిల్లా కుబీర్ మండలంలోని సిర్ పెల్లి (హెచ్) గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ మహా ప్రసన్న జగత్ జననీ జగదీశ్వరీ సత్య కట్టె దుర్గామాత యొక్క ఆలయం ప్రతీ సంవత్సరం భక్తులతో కిటకిటలాడుతుంది. దీనిని 2012 వ సంవత్సరంలో గ్రామానికి చెందిన ఒక వ్యక్తి ఇంటి నిర్మాణం కోసం తీసుకొచ్చిన టేకు కర్ర నుండి ఘంటానాదం లాంటి శబ్దం వినిపించిందని గ్రామ ప్రజలు చెబుతున్నారు.దానిని దైవంతో సమానంగా భావించి ఆ కలపతో దుర్గామాత విగ్రహాన్ని తయారు చేయించారు. ఈ యొక్క ఆలయం తొందరలోనే 14 వ సంవత్సరంలోకి అడుగు పెడుతుందని గ్రామస్తులు చెబుతున్నారు.

## కొత్తగా ఏర్పాటు చేసిన నిర్మల్ జిల్లాతో దగ్గరైన పరిపాలనా...



దూరమైనభారం. మహన్ న్యూస్ తెలుగు దినపత్రిక. తేది: 10-10-2026. కుబీర్ మండల ప్రతినిధి మచ్చల మధు. నిర్మల్ జిల్లాను ఏర్పాటు చేసి పది సంవత్సరాలు కావస్తున్న శుభ సందర్భంగా జిల్లాలో వచ్చిన వివిధ రంగాల మార్పులు చర్చార్హనీయంగా మారాయి.అప్పట్లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి పోశవాలంటే నిర్మల్ నియోజకవర్గం నుండి దాదాపు 90 కిలో మీటర్లు, అలాగే ముధోల్ నియోజకవర్గం నుంచి 160 కిలో మీటర్లు, ఖానాపూర్ నియోజకవర్గం నుండి 120 కిలో మీటర్ల దూరం ప్రయాణం చేయాల్సి ఉండేది. ఇప్పుడు కొత్తగా నిర్మల్ జిల్లా ఏర్పాటు చేయడంతో ప్రభుత్వ పాలన ప్రజలకు మరింత దగ్గరైంది.రకరకాల పనుల నిమిత్తం సుదూర ప్రాంతాల నుంచి ప్రయాణం చేయాల్సిన అవసరం తగ్గడంతో పాటు రాకపోకల సమయం కూడా తగ్గిప్రజలకు కొంత ఉపశమనం లభించింది

## తెలంగాణ అమరవీరుల ఆశయ సాధనకు కృషి చేయాలి

: ప్రొఫెసర్ కోదండరాం



**మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక** తేదీ :10-10-2026 నిర్మల్ జిల్లా ముధోల్ మండల ప్రతినిధి కత్తి దశరథ్. పెత్తరమాస సందర్భంగా అమరులకు బియ్యమిచ్చే కార్యక్రమం హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులను స్మరించుకుంటూ, పెత్తరమాస సందర్భంగా తెలంగాణ జన సమితి ఆధ్వర్యంలో శనివారం గన్‌పార్క్‌లోని అమరవీరుల స్తూపం వద్ద “అమరులకు బియ్యమిచ్చే కార్యక్రమం” నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు, తెలంగాణ జన సమితి అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం పాల్గొని అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ.. మన గ్రామీణ సంప్రదాయంలో పెత్తరమాస రోజున పెద్దలకు బియ్యమిచ్చి, పూర్వీకులను స్మరించుకోవడం ఒక ఆచారమని అన్నారు. అదే స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తమ ప్రాణాలను త్యాగం చేసిన అమరవీరులను స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అమరవీరులు చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని, వారు ఏ ఆశయాల సాధన కోసం ప్రాణత్యాగం చేశారో ఆ ఆశయాలను నెరవేర్చేందుకు మనమంతా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అమరవీరులు కలలుగన్న సామాజిక న్యాయం, సమానత్వం, ప్రజాస్వామ్య విలువలతో కూడిన సమగ్ర తెలంగాణ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా పనిచేయాలని అన్నారు. అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడం కేవలం నివాళులకే పరిమితం కాకుండా, వారి ఆశయాల సాధనకు నిరంతరం కృషి చేయడమే వారికి నిజమైన నివాళి అని ప్రొఫెసర్ కోదండరాం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి రాష్ట్ర నాయకులు, పార్టీ శ్రేణులు, తెలంగాణ ఉద్యమకారులు, సామాజిక కార్యకర్తలు తదితరులు పాల్గొని అమరవీరులకు నివాళులర్పించారు.

# సదాశివపేట పట్టణం లోని సిద్ధాపూర్ రోడ్డుకు శాశ్వత పరిష్కారం చూపాలి





**: జగ్గారెడ్డి, నిర్మలలి మహాన్ న్యూస్ సంగారెడ్డి ప్రతినిధి అక్టోబర్10** కూల్చివేతలు లేకుండా, పాన్ షాప్ లు, పూల దుకాణాలు,మటన్,చికెన్ దుకాణాలకు ఇబ్బంది కలగకుండా పూర్తిస్థాయిలో రోడ్డు నిర్మించాలి అక్టోబర్ 30లోగా అంచనాలు సిద్ధం చేయాలని అధికారులకు సూచన సదాశివపేట పట్టణంలోని సిద్దాపూర్ రోడ్డు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అధికారులను ఆదేశించారు. నిర్మల జగ్గారెడ్డితో కలిసి ఆయన సిద్దాపూర్ రోడ్డును పరిశీలించారు. ఆర్అండ్‌బీ, ఇరిగేషన్, పబ్లిక్ హెల్త్, మున్సిపల్ అధికారులతో రోడ్డు నిర్మాణం, వర్షపు నీటి పారుదల, కల్వర్టులు, డ్రైనేజీ పనులపై సమీక్ష నిర్వహించారు. మెయిన్ రోడ్డు నుంచి సిద్దాపూర్ కాలనీ చివరి వరకు పలుమార్లు పనులు చేపట్టినా రోడ్డు సమస్య పరిష్కారం కాకపోవడంపై జగ్గారెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు. 2004లో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు సిద్దాపూర్ రోడ్డు వేయించానని గుర్తుచేశారు. గత పదేళ్లలో ఈ రోడ్డు విషయంలో ఏం జరిగిందో తెలియదన్నారు. ఇకపై సిద్దాపూర్ రోడ్డు సమస్య పదేపదే చర్చకు రాకుండా పటిష్ఠంగా పనులు చేపట్టాలని సూచించారు. మెయిన్ రోడ్డు నుంచి సిద్దాపూర్ ఈద్గా వరకు సుమారు 1.5 కిలోమీటర్ల మేర పూర్తిస్థాయిలో సీసీ రోడ్డు నిర్మాణానికి అంచనాలు సిద్ధం చేయాలని తెలిపారు. డిగ్రీ కళాశాల నుంచి మెయిన్ రోడ్డు జంక్షన్ వరకు సాంకేతికంగా సరైన లెవల్స్ తీసుకుని, వరద నీరు, డ్రైనేజీ నీరు సక్రమంగా వెళ్లేలా నుంచి చివరి వరకు ఎక్కడా వర్షపు నీరు నిలవకుండా డ్రైన్లు, అవసరమైన చోట్ల కల్వర్టులు ఏర్పాటు చేయాలన్నారు. కల్వర్టులు అవసరమైన ప్రాంతాలను జగ్గారెడ్డి, నిర్మల స్వయంగా పరిశీలించారు. రోడ్డు వెడల్పు, అందుబాటులో ఉన్న స్థలాన్ని టేపుతో కొలిచి మరీ పరిశీలించారు.కూల్చివేతలు లేకుండా పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు. 30 అడుగుల వెడల్పు ఉన్నచోట 30 అడుగులు, 40 అడుగులు ఉన్నచోట 40 అడుగులు, 60 అడుగులు అందుబాటులో ఉన్నచోట 60 అడుగుల మేర రోడ్డు నిర్మించాలని చెప్పారు. తనకు తెలియజేయకుండా సిద్దాపూర్ రోడ్డులో ఏ డబ్బానూ తొలగించవద్దని స్పష్టం చేశారు. చిరు వ్యాపారులు, పాన్‌షాపులు, పూల దుకాణాలు, మటన్, చికెన్ దుకాణాలకు ఇబ్బంది కలగకుండా పనులు జరగాలన్నారు. సిద్దాపూర్ కూడలిలో ప్రజలకు, వ్యాపారులకు ఇబ్బంది కలగకుండా జంక్షన్ అభివృద్ధి చేయాలని సూచించారు. మధ్యలో విగ్రహం ఏర్పాటుకు అనువుగా సర్కిల్ రూపకల్పన చేయాలని చెప్పారు. రోడ్డు పనులకు అడ్డుగా ఉన్న విద్యుత్ స్తంభాలను తరలించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. సిద్దాపూర్ రోడ్డు పనులకు సంబంధించి రూ.2 కోట్ల నిధులు మిగిలి ఉన్నాయని, మున్సిపాలిటీలో టీఎఫ్ఐడీసీకి చెందిన మరో రూ.5 కోట్ల నిధులు కూడా అందుబాటులో ఉన్నాయని సమీక్షలో ప్రస్తావించారు. కలెక్టర్‌తో సమావేశం అనంతరం సంబంధిత శాఖల సమన్వయంతో పనులను ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు. సరైన లెవల్స్, డ్రైన్లు, కల్వర్టులతో కూడిన 1.5 కిలోమీటర్ల సీసీ రోడ్డు నిర్మాణానికి అక్టోబర్ 30లోగా అంచనాలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. పట్టణం, మండలంలోని సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకునేందుకు రోజూ ఒక ప్రాంతంలో పర్యటిస్తానని జగ్గారెడ్డి తెలిపారు. త్వరలో ఊబ చెరువును పరిశీలిస్తానన్నారు.

మహాన్ న్యూస్

# మూలయం సింగ్ యాదవ్ గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్

ములాయం సింగ్ యాదవ్ గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం జననము 22 నవంబర్ 1939 రోజున మరణము 10 అక్టోబర్ 2022 ఒక భారతీయ జాతీయ నాయకుడు ప్రముఖ సోషలిస్టు ఆయన సమాజ్వాది పార్టీ వ్యవస్థాపకుడు ఆరు దశాబ్దాలకు పైగా సాగిన తన రాజకీయ జీవితంలో ఆయన మూడు పర్యాయాలు ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రిగా పని చేసినాడు అలాగే భారత్ ప్రభుత్వంలో కేంద్ర రక్షణ శాఖ మంత్రిగా కూడా సేవలందించినాడు సమాజవాది పార్టీ అధ్యక్షుడు పదవీకాలం 19 22 నుండి 2017 వరకు లోక్సభ సభ్యుడు పదవీకాలం 23 మే 2019 నుంచి 10 అక్టోబర్ 2022 వరకు 15వ ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి పదవి కాలం 29 ఆగస్టు 2003 నుండి 13 మే 2007 వరకు వ్యక్తిగత వివరాలు 22 నవంబర్ 1939 రోజున సైఫాయి గ్రామం పెట్టావా జిల్లా ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం భారతదేశంలో జన్మించిన మరణము 10 అక్టోబర్ 2022 వయసు 82 సంవత్సరం మరణ స్థలం గురుగ్రహం హర్యానా భారతదేశం రాజకీయ పార్టీ సమాజాధి పార్టీ ఇతర రాజకీయ పార్టీలు సోషలిస్ట్ పార్టీ భారతీయ లోకల్ జనతా పార్టీ లోక్సల్ బి జనతాగల్ జీవిత భాగస్వామి మాలతి దేవి వివాహము 1957 మరణము 2003 తర్వాత సాధన గుప్త 2003 వివాహం 2022 మరణం సంతానం అఖిలేష్ యాదవ్ ప్రతి యాదవ్ నివాసం గ్రామం ఎటావా జిల్లా ఉత్తరప్రదేశ్ రాష్ట్రం భారతదేశంలో పూర్వ విద్యార్థి ఆగ్రా యూనివర్సిటీ మృతి రాజకీయ నాయకుడు వృత్తి వ్యవసాయదారుడు దీర్ఘకాలం పార్లమెంటన్ గా ఉన్న ఆయన మెయిన్ పూరి హాజంఘడ్ సంబల్ నియోజకవర్గం సభ్యునిగా ఎన్నికయ్యారు 10 సార్లు ఎమ్మెల్యేగా ఎమ్మెల్సీగా పలుమార్లు ప్రతిపక్ష నాయకునిగా కూడా బాధ్యతలు నిర్వహించారు నేతాజీ అని పిలుచుకునేవారు 2023లో భారత ప్రభుత్వం ఆయనకు మరణ అనంతరం దేశంలోని రెండవ అత్యున్నత పౌర పురస్కారమైన పద్మ విభూషణ్ ప్రకటించింది మూలయం సింగ్ యాదవ్ మూర్తి దేవి సుందర్ సింగ్ యాదవ్ దంపతులకు 1939 నవంబర్ 22వ తేదీన ఉత్తర ప్రదేశ్ లోని ఎట్టావా జిల్లాలోని సఫాయి గ్రామంలో జన్మించినాడు యాదవ్ పితవాలోని కర్మ క్షేత్ర పోస్ట్ గ్రాడ్యుయేట్ కళాశాల షికోహ వాదులోని ఈకే కళాశాల బిఆర్ కళాశాల ఆగ్రా విశ్వవిద్యాలయం నుండి రాజకీయ శాస్త్రంలో వరుసగా బి ఏ బి టి ఎం ఏ 3 పట్టాలను పొందినాడు యాదవ్ రెండు పెళ్లిళ్లు చేసుకున్నాడు అతని మొదటి భార్య మాల్తీదేవి వారి మొదటి బిడ్డ అఖిలేష్ యాదవ్ కు జన్మనిచ్చేటప్పుడు సమస్యలను ఎదుర్కొని అఖిలేష్ యాదవ్ 2012 నుండి 2017 వరకు ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేసినడు యాదవ్కు 1980లో మాలతీదేవిని వివాహం చేసుకున్నప్పుడు సాధన గుప్తాతో సంబంధం ఉంది సాధనకు చంద్ర ప్రకాష్ గుప్తాతో వివాహం జరిగింది ఫతేనగర్ జిల్లా ఆస్పత్రిలో 1987 జూలై 7న ప్రతి గుప్తా జన్మించినాడు 2007 ఫిబ్రవరి వరకు సుప్రీంకోర్టులో గుప్తా సంబంధాన్ని అంగీకరించే వరకు బాగా తెలియదు ప్రతిక్ యాదవ్ మూలయం సింగ్ యాదవ్ కుటుంబానికి చెందిన భూమిని నిర్వహిస్తున్నాడు మూలయం సింగ్ యాదవ్ రెండో భార్య సాధన గుప్త ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతూ 2022 జూలై 9న గురు గ్రామంలో తుది శ్వాస విడిచినారు అతని మొదటి భార్య అఖిలేష్ యాదవ్ తల్లి మాలతీదేవి 2003లో కనుముషాలు సాధన గుప్తాకు ప్రతి పని కుమారుడు ఉన్నాడు సాధన గుప్తా కోడలు అపర్ణ యాదవ్ బిజెపి నేత ప్రారంభ జీవితం రాజకీయం రామ్ మనోహర్ లోహియా రాజ్ నారాయణ వంటి నాయకులచే తయారు చేయబడిన యాదవ్ 967లో ఉత్తరప్రదేశ్ శాసనసభలో మొదటిసారి శాసనసభ సభ్యునిగా ఎన్నికయ్యారు యాదవ్ అక్కడ ఎనిమిది సార్లు ఎన్నికై పని చేసినారు 975లో ఇందిరాగాంధీ అత్యవసర పరిస్థితి విభజన సమయంలో యాదవుని అరెస్ట్ చేసి 19 నెలల పాటు కారాగారంలో ఉంచారు 77లో తొలిసారి రాష్ట్ర మంత్రి అయ్యాడు. తర్వాత 1980లో ఉత్తరప్రదేశ్ లోని పీపుల్స్ పార్టీ అధ్యక్షుడు అయ్యా తర్వాత అది జనతా దళ్ పీపుల్స్ పార్టీలో భాగమైంది 1982లో అతను ఉత్తరప్రదేశ్ రిజిస్ట్రేషన్ కౌన్సిల్లో ప్రతిపక్ష నాయకుడిగా ఎన్నికయ్యారు 1985 వరకు ఆ పదవిలో ఉన్నాడు లోక్ దళ్ పార్టీ చీలిపోయినప్పుడు యాదవ్ క్రాంతికారి పార్టీని ప్రారంభించడం 1984లో ప్రారంభించబడిన దళిత మజ్దూర్ కిసాన్ పార్టీలో కీలక సభ్యుడిగా ఉన్నాడు 1987లో క్రాంతికారి మోర్చా ప్రారంభించినాడు ముఖ్యమంత్రి మొదటిసారి యాదవ్ 1989లో ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి అయ్యాడు 1990 నవంబర్లో అభివృద్ధి సింగ్ జాతీయ ప్రభుత్వం కూలిపోయిన తర్వాత యాదవ్ చంద్రశేఖర్ నాయకత్వంలోని జనత దళ్ సోషలిస్ట్ పార్టీలో చేరినాడు భారత జాతీయ కాంగ్రెస్ మద్దతుతో ముఖ్యమంత్రి పదవిలో కొనసాగినాడు జాతీయస్థాయిలో చంద్రశేఖర్ ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకున్న పరిణామాల నేపథ్యంలో 1991 ఏప్రిల్ లో మూలయం సింగ్ ప్రభుత్వానికి కాంగ్రెస్ తమ మద్దతును ఉపసంహరించుకుని దానితో యాదవ్ ప్రభుత్వం పడిపోయింది 1991 మధ్యలో ఉత్తరప్రదేశ్ అసెంబ్లీకి మధ్యంతర ఎన్నికలు జరిగిన ఇందులో మూలయం సింగ్ యాదవ్ పార్టీ ఓడిపోయి బిజెపి అధికారం కోల్పోయింది రెండవ పర్యాయం 1992లో యాదవ తన సొంత సమాధి వారి పార్టీ సోషలిస్ట్ పార్టీని స్థాపించినాడు 1993 నవంబర్లో ఉత్తరప్రదేశ్ అసెంబ్లీకి జరిగిన ఎన్నికల కోసం బహుజన్ సమాజ్ పార్టీతో సమాధి వారి పార్టీ పొత్తు వల్ల రాష్ట్రంలో బిజెపి మళ్ళీ అధికారంలోకి రాకుండా చేసింది కాంగ్రెస్తో యాదవ్ ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి అయ్యాడు 1990లో ఉత్తరాఖండ్ కు ప్రత్యేక రాష్ట్ర హోదా కోసం గుర్తింపు ఉద్యమంపై అతని నిలకడ ఎంత వివాస్వాదమైందో అయోధ్య ఉద్యమంపై అతను నిలకడ అంతా వివాదాస్పదమైంది 1994 అక్టోబర్ 2న ముధఫర్ నగర్ లో ఉత్తరాఖండ్ కార్యకర్తలపై కాల్పులు జరిగినాయి దీనికి ఉత్తరాఖండ్ కార్యకర్తలు యాదవుని బాధ్యులుగా భావించినారు 1995 జూన్లో అతని మిత్రపక్షం మరొక కూటమిని ఎంచుకునే వరకు అతను ఆ పదవిని కొనసాగించిన మూడవ పర్యాయం యాదవు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసినప్పుడు అప్పటి లోక్సభ సభ్యుడుగా ఉన్నాడు ప్రమాణస్వీకారం చేసిన ఆరునెల లోపు రాష్ట్ర శాసనసభ్యులుగా ఉండాలని రాజ్యాంగ నిబంధనలను అధిగమించడానికి అతను 2004 జనవరిలో గవర్నర్ అసెంబ్లీ నియోజకవర్గం వర్గానికి జరిగిన ఉప ఎన్నికలలో పోటీ చేశాడు ఆ ఎన్నికలలో యాదవ దాదాపు 94% ఓట్లతో రికార్డు స్థాయిలో విజయం సాధించినాడు 2002లో ఉత్తరప్రదేశ్లో ఎన్నికల అనంతరం పరిస్థితి ఏర్పడిన నేపథ్యంలో భారత జనతా పార్టీ బహుజన సమాజ్ పార్టీలు దళిత నాయకురాలు మాయావతి నెత్తుత్వంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు కలిసినయి ఆ రాష్ట్రంలో యాదవకు గొప్ప రాజకీయ




ప్రత్యర్థిగామాయావతి పరిగణించబడింది 2003 ఆగస్టు 25న ప్రభుత్వం నుంచి బిజెపి వైదొలిగింది స్వతంత్రులు చిన్నపాటిల మద్దతు యాదవును ముఖ్యమంత్రి కావడానికి బహుజన్ సమాజ్ పార్టీకి చెందిన తగినంత మంది తిరుగుబాటు శాసనసభ్యులు మద్దతు ఇచ్చినారు అతను తిరిగి 2003 సెప్టెంబర్ లో మూడోసారి ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసినాడు యాదవ్ ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కేంద్రంలో ప్రధాన పాత్ర పోషించాలని ఆశతో 2004 లోక్సభ ఎన్నికల్లో మెయిన్ పూరి నుంచి పోటీ చేసి గెలిచినాడు అతని సమాజ్వాది పార్టీ ఉత్తరప్రదేశ్లో అన్ని పార్టీల కంటే ఎక్కువ సీట్లు గెలుచుకుంది అయితే ఎన్నికల తర్వాత కాంగ్రెస్ పార్టీ కమ్యూనిస్టు పార్టీల మద్దతు లోక్సభలో మెజార్టీ సాధించింది కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వాలు ఏర్పాటు చేసింది దాని ఫలితంగా యాదవ కేంద్రంలో ఎటువంటి ముఖ్యమైన పాత్ర పోషించడానికి అవకాశం రాలేదు. యాదవ లోక్ సభకు రాజీనామా చేసి 2007 ఎన్నికల వరకు ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రిగాని కొనసాగినాడు అయితే అతను 2007 ఎన్నికల వరకు ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రిగానే కొనసాగినాడు అయితే అతను 2007 ఎన్నికలలో భారతీయ సమాజ పార్టీ చేతిలో ఓడిపోయినాడు మరణము మూలయం సింగ్ యాదవ్ అనారోగ్యంతో బాధపడుతూ గురు గ్రహం నగరంలోని మేధాంత ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆరోగ్యం విషమించడంతో పది అక్టోబర్ 2022 రోజున మరణించినాడు పురస్కారాలు సింగ్ యాదవ్ కు ఆయన మరణ అనంతరం భారత ప్రభుత్వం పద్మ విభూషణ్ అవార్డును ప్రకటించగా ఆయన తనయుడు అఖిలేష్ యాదవ్ పురస్కారాన్ని రాష్ట్రపతి భవన్లో 2023 ఏప్రిల్ 5న రాష్ట్రపతి ద్రౌపతి మురుము చేతుల మీదుగా తీసుకున్నాడు ఈ రోజు మూలయం సింగ్ యాదవ్ గారి వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బీసీఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం మరియు 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు పొందిన కర్ణాటక మనోహర్ మహేశ్వరం మీ అందరి వాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగని యోధుడు బిసి ఉద్యమ నాయకుడు మీ అందరికీ సుపరిచితుడు మీ అభిమాన నాయకుడు మీ కర్నాటి

# మొగాంబో మోదీ ప్రజాస్వామ్యాన్ని నాశనం చేస్తున్నారు

ప్రధాని నరేంద్ర మోదీపై లోక్సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు చేశారు. మోదీని మొగాంబోగా అభివర్ణిస్తూ– ఆయన భారత ప్రజాస్వామ్యాన్ని నాశనం చేస్తున్నారని ఆరోపించారు. దేశానికి చేసిన నేరాలకు ప్రధాని మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ప్రజాస్వామ్యంపై నేరుగా దాడి చేయడంతో పాటు ఓట్ల చోరీకి పాల్పడుతున్నారని రాహుల్ విమర్శించారు. చెన్నైలో శనివారం యువతతో ఛాత్రోన్ కీ గూంజ్ (విద్యార్థుల గళం) ఆరో ఎడిషన్ కార్యక్రమంలో మాట్లాడిన రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. దేశంలో ప్రజల గొంతులను అణచివేసేందుకు మోదీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. దేశ రాజధాని దిల్లీలో ఇటీవల చోటుచేసుకున్న పరిణామాలను ప్రస్తావిస్తూ – నగరమంతా మూసివేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని, పోలీసులు విద్యార్థులపై దాడులు చేశారని రాహుల్ గాంధీ ఆరోపించారు. బీజేపీ కూడా తన అనుచరుల ద్వారా విద్యార్థులపై దాడులు చేయించిందని విమర్శించారు.

'మోదీ సమస్య ఏంటంటే– ఆట ముగిసిపోయిందని ఆయన అర్థం చేసుకోవడం లేదు. గత 15 ఏళ్లుగా ఆయన సాగిస్తున్న నాటకం ముగింపు దశకు చేరుకుంది. దేశానికి చేసిన నేరాలకు మోదీ మూల్యం చెల్లించేలా మేం చేస్తాం'

ఇక్కడ రాహుల్ గాంధీ ప్రధానిని మొగాంబోతో పోల్చారు. ప్రముఖ బాలీవుడ్ చిత్రం మిస్టర్ ఇండియాలోని విలన్ పాత్ర పేరు మొగాంబో. దివంగత నటుడు అమ్రిష్ పురి పోషించిన ఆ పాత్రను ప్రస్తావిస్తూ మొగాంబో మోదీ అని అన్నారు. రాహుల్ దీని గురించి మాట్లాడే సమయంలో వెనుక స్క్రీన్పై 1987లో విడుదలైన మిస్టర్ ఇండియా సినిమాలోని దృశ్యాన్ని కూడా ప్రదర్శించారు. అందులో అమ్రిష్ పురి ముఖానికి



బదులుగా మోదీ ముఖాన్ని మార్ఫింగ్ చేసి చూయించారు.

తమిళ సంస్కృతి, భాషపై మోదీ దాడి చేస్తున్నారు: రాహుల్

ఇక ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా– తమిళనాడు సంస్కృతి, భాష సహా చరిత్రపైనా దాడి ప్రారంభించారని రాహుల్ గాంధీ ఈ సందర్భంగా ఆరోపించారు. తమిళనాడుపై హిందీని రుద్దుతామని అమిత్ షా బహిరంగంగా చెబుతున్నారని విమర్శించారు. కొత్త జాతీయ విద్యా విధానం (చీజ్రూ) ద్వారా 3 భాషల విధానాన్ని అమలు చేస్తూ విద్యార్థుల్లో ప్రశ్నించే తత్వాన్నే అణచివేస్తున్నారని రాహుల్ మండిపడ్డారు. తమిళనాడును ఇంకా నియోజకవర్గాల పునర్విభజన (డీ లిమిటేషన్) ప్రక్రియ ద్వారా శిక్షించేందుకు కూడా ప్రయత్నిస్తున్నారని రాహుల్ కేంద్ర ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు.

'తమిళ సంస్కృతి, భాష, చరిత్రపై మోదీ దాడి చేయడాన్ని మేం అనుమతించబోం. ఆయన తమిళనాడును ముట్టుకోలేరు' అని స్పష్టం చేశారు. తమిళనాడు నేలపైకి రావడం తనకు గౌరవంగా ఉందన్న రాహుల్, ఈ రాష్ట్ర ప్రజల నుంచి తాను తరచూ కొత్త విషయాలు నేర్చుకుంటానని తెలిపారు. ఈ క్రమంలోనే తమిళనాడు సామాజిక సంస్కర్త పెరియార్ బోధనలను రాహుల్ గుర్తుచేశారు. ఇతరులు చెప్పారని ఏ విషయాన్నీ గుడ్డిగా అనుసరించకూడదని, ప్రతి అంశాన్నీ విశ్లేషించి, ప్రశ్నించి తెలుసుకోవాలని పెరియార్ సూచించినట్లు చెప్పారు.

**విద్యార్థులు దేనికీ భయపడొద్దు**

ఇక దేనికి భయపడవద్దనేదే విద్యార్థులకు తాను చెప్పదలుచుకున్న ప్రధాన సందేశం అని రాహుల్ గాంధీ అన్నారు. ప్రశ్నించడం, ఆసక్తితో తెలియని విషయాలను తెలుసుకోవాలనుకోవడం సమాజ పురోగతికి పునాదులని, ప్రజాస్వామ్యం కూడా ప్రశ్నించే తత్వం నుంచే పుట్టిందని తెలిపారు. విద్యార్థులు స్వేచ్ఛగా ప్రశ్నలు అడగాలని, ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు భయపడకుండా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యంపై దాడి చేసిన వారందరినీ న్యాయస్థానం ముందు నిలబెడతామని పేర్కొన్నారు. ఇక చెన్నైకి ముందు కోటా, దేహ్రాదూన్, ప్రయాగ్ రాజ్, పుణె, ఇందోర్ నగరాల్లో ఛాత్రోన్ కీ గూంజ్ కార్యక్రమాలను నిర్వహించింది కాంగ్రెస్. ఈ కార్యక్రమం గురించి ఆ పార్టీ ఎంపీ సుఖ్దేవ్ భగత్ కూడా స్పందించారు. రాహుల్ చేపట్టిన ఈ కార్యక్రమం రాజకీయ వివాదాలకు పరిమితం కాకుండా, వ్యవస్థలో ఉన్న లోతైన సమస్యలను పరిష్కరించే లక్ష్యంతో సాగుతోందని అన్నారు. ప్రస్తుత వ్యవస్థ పూర్తిగా దెబ్బతిందని, దాంట్లో సమూల మార్పు తీసుకురావాలన్నదే రాహుల్ లక్ష్యమని పేర్కొన్నారు.

## పాకిస్థాన్‌లో మరో దారుణం..



పాకిస్థాన్లో మతపరమైన మైనారిటీలపై దాడులు కొనసాగుతున్నాయి. పంజాబ్ ప్రావిన్స్లో దైవదూషణ ఆరోపణలతో ఓ క్రైస్తవుడి ఇల్లు, దుకాణానికి ముస్లిం మూక నిప్పుపెట్టింది. ఈ ఘటనతో భయాందోళనకు గురైన 35కు పైగా క్రైస్తవ కుటుంబాలు ప్రాణభయంతో తమ ఇళ్లను విడిచి సురక్షిత ప్రాంతాలకు పారిపోయాయి. క్రిస్టియన్ డైలీ ఇంటర్నేషనల్–మార్నింగ్ స్టార్ న్యూస్ కథనం ప్రకారం పంజాబ్ ప్రావిన్స్లోని షేఖుపురా జిల్లా, ఘరియల్ కలాన్ గ్రామంలో ఈ దారుణం జరిగింది. గ్రామంలో ఫార్మసీ నడుపుతున్న కమ్రాన్ మసీహ్ (40) అనే వ్యక్తి వాట్సాప్ గ్రూపుల్లో దైవదూషణకు సంబంధించిన వీడియోను షేర్ చేశాడని స్థానిక ముస్లింలు ఆరోపించారు. ఈ ఆరోపణలతో గురువారం రాత్రి పోలీసులు అతడిని అరెస్ట్ చేశారు. ఈ విషయం తెలియగానే శుక్రవారం రోజున వందలాది మంది ముస్లింలు కమ్రాన్ దుకాణం, ఇంటి వద్ద గుమిగూడారు. కొద్దిసేపటికే ఆగ్రహంతో ఊగిపోయిన కొందరు వ్యక్తులు ఆ రెండు భవనాలకు నిప్పుపెట్టారు. కమ్రాన్ అరెస్టు, ఆస్తుల ధ్వంసం వార్త తెలియగానే, గ్రామంలోని ఇతర క్రైస్తవ కుటుంబాలు మూకదాడులు జరగవచ్చనే భయంతో ఇళ్లను ఖాళీ చేసి వెళ్లిపోయినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. కమ్రాన్పై దైవదూషణ చట్టంలోని ఏ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారనే దానిపై స్పష్టత లేదని ఆయన బంధువులు పేర్కొన్నారు. ఈ ఘటనతో గ్రామంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. క్రైస్తవుల ఆస్తులు, నివాసాలకు రక్షణ కల్పించేందుకు భారీ సంఖ్యలో పోలీసులను మోహరించినట్లు షేఖుపురా జిల్లా పోలీస్ కార్యాలయం తెలిపింది. ప్రస్తుతం పరిస్థితి సున్నితంగా ఉన్నందున, దర్యాప్తు వివరాలు వెల్లడించలేమని ఓ అధికారి తెలిపారు.

**దుర్వినియోగమవుతున్న దైవదూషణ చట్టాలు**

పాకిస్థాన్లో దైవదూషణ చట్టాలు తరచూ దుర్వినియోగం అవుతున్నాయని, వ్యక్తిగత కక్షలు, తగాదాల కోసం వీటిని వాడుకుంటున్నారని మానవ హక్కుల సంఘాలు ఎప్పటినుంచో ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ముఖ్యంగా మతపరమైన మైనారిటీలే లక్ష్యంగా ఈ చట్టాలను ప్రయోగిస్తున్నారని ఆరోపిస్తున్నాయి. గత ఐదేళ్లలో దేశవ్యాప్తంగా నమోదైన 333 దైవదూషణ కేసుల్లో చాలా వరకు తప్పుడువని ఇటీవల ఓ పార్లమెంటరీ కమిటీకి అధికారులు నివేదించారు. అత్యధికంగా పంజాబ్ ప్రావిన్స్లోనే 116 కేసులు నమోదైనట్లు అధికారిక డేటా వెల్లడించింది. చాలా కేసుల్లో ఆరోపణలకు సరైన ఆధారాలు లేకపోవడంతో కొట్టివేసినట్లు అధికారులు కమిటీకి తెలిపారు. దైవదూషణ చట్టాల దుర్వినియోగాన్ని అరికట్టడంలో, మైనారిటీలను రక్షించడంలో పాక్ ప్రభుత్వం విఫలమవుతోందని 'వాయిస్ ఆఫ్ పాకిస్థాన్ మైనారిటీ' వంటి సంస్థలు ఆరోపిస్తున్నాయి.

## 'గెలిస్తే నిజాయతీ- ఓడితే అవకతవకలా'




ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో అక్రమాలు జరిగాయంటూ దిల్లీలో ప్రతిపక్షాలు, పౌర సమాజ సంఘాలు ఆందోళనలు నిర్వహిస్తున్న వేళ ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. ఒకవైపు దీనికి నైతిక బాధ్యత వహిస్తూ ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామాకు డిమాండ్ చేస్తుంటే, ఎన్నికల సంఘం అలాగే సర్ ప్రక్రియకు మద్దతు ప్రకటించారు మాజీ ఐఏఎస్, ఐఎఫ్ఎస్ అధికారులు. భారత ఎన్నికల సంఘం నిష్పాక్షికతను, అలానే భారత ఎన్నికల విధానాన్ని సమర్థిస్తూ దేశానికి చెందిన 124 మంది మాజీ ఐఏఎస్, ఐఎఫ్ఎస్ అధికారుల బృందం ఒక బహిరంగ లేఖను విడుదల చేసింది. ఎలాంటి సరైన ఆధారాలు లేకుండా ఓట్ల చోరీ జరిగిందని, ఎన్నికల రిగ్గింగ్ అని ఆరోపణలు చేయడం సరికాదని వారు ఆందోళన వ్యక్తం చేశారు. తగిన సాక్ష్యాధారాలు లేకుండా ఎన్నికల్లో అక్రమాలు జరిగాయని ఆరోపించడం వల్ల ప్రజాస్వామ్య సంస్థలపై దేశ ప్రజలకు ఉన్న విశ్వాసం దెబ్బతింటుందని అన్నారు. ఆరోపణలకు విశ్వసనీయమైన ఆధారాలు ఉండాలని, అంతేకానీ నిరాధారంగా ఎన్నికలు రిగ్గింగ్‌కు గురయ్యారని ప్రచారం చేయడం ప్రమాదకరమని హెచ్చరించారు.

**నమ్మకాన్ని దెబ్బతీస్తున్నట్లే!**

దిల్లీలో శనివారం సీఈసీ రాజీనామాను డిమాండ్ చేస్తూ, ఆయనకు వ్యతిరేకంగా జరిగిన నిరసనల్లో పాల్గొనేందుకు ప్రయత్నించిన పలువురు ప్రతిపక్ష నేతలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారిలో నలుగురు మాజీ ముఖ్యమంత్రులు కూడా ఉన్నారు. ఈ క్రమంలోనే సివిల్ సర్వెంట్ల బృందం లేఖ విడుదల చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. తాము ఏ రాజకీయ పార్టీకి చెందినవారము కాదని మాజీ అధికారులు లేఖలో స్పష్టం చేశారు. తమ ఉద్యోగ జీవితంలో ఎన్నికల నిర్వహణ, ఓటరు జాబితా తయారీ, ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు (జుఎవీ) భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్‌ల పర్యవేక్షణ వంటి బాధ్యతలను ఎన్నో సార్లు నిర్వహించామని గుర్తుచేశారు. 'అసలు ఎలాంటి ఆధారాలు లేకుండా మన ఎన్నికలను రిగ్గింగ్ అంటూ ఒక పదాన్ని పదేపదే ఉపయోగిస్తున్నారు. ప్రతిసారీ అలా అనడం ప్రజాస్వామ్యంపై మనందరికీ ఉన్న నమ్మకాన్ని దెబ్బతీస్తుంది' అని లేఖలో పేర్కొన్నారు.

**గెలిస్తే నిజాయతీ– ఓడితే అవకతవకలా?**

ఎన్నికల్లో గెలిచినప్పుడు అదే వ్యవస్థ నిజాయతీగా ఉందని, అదే ఓటమి ఎదురైనప్పుడు అక్రమాలు, అవకతవకలకు పాల్పడిందని చెప్పడం సరికాదని మాజీ అధికారులు ఈ సందర్భంగా లేఖలో ప్రస్తావించారు. 'వ్యవస్థపై మీకు అనుమానమా? లేక ఫలితంపైనా?' అని ప్రశ్నిస్తూ, తగిన ఆధారాలేం లేకుండా తప్పుడు కథనాలను ప్రచారం చేయడం వల్ల ప్రజాస్వామ్యం దెబ్బతింటుందని అన్నారు.

**బిహార్ ఎన్నికలే ఉదాహరణ!**

ఎన్నికల నిర్వహణలో వచ్చిన మార్పులకు 2025 బిహార్ అసెంబ్లీ ఎన్నికలను ఉదాహరణగా మాజీ అధికారులు పేర్కొన్నారు. బిహార్ చరిత్రలోనే తొలిసారిగా అక్కడ ఒక్క రీపోలింగ్ కూడా అవసరం లేకుండా ఎన్నికలు పూర్తయ్యాయని, 1951 తర్వాత అత్యధిక ఓటింగ్ శాతం నమోదైందని తెలిపారు. మహిళలు కూడా రికార్డు స్థాయిలో ఓటు హక్కు వినియోగించుకున్నట్లు లేఖలో గుర్తుచేశారు. అధికారులు పూర్తిగా మారిపోయినందువల్లే ఇది సాధ్యమైందని కాదని, ఎన్నికల సంఘం రూపొందించిన వ్యవస్థలో పర్యవేక్షణ, జవాబుదారీతనం ఉండటమే ఇందుకు కారణమని వివరించారు. ఇక ఈవీఎంలు, స్ట్రాంగ్‌రూమ్‌ల భద్రత గురించి ప్రస్తావించిన మాజీ అధికారులు– ప్రతి అభ్యర్థి తరఫున ఏజెంట్లు పోలింగ్ కేంద్రంలో జరిగే ప్రక్రియను గమనించగలరని, పోలైన ఓట్ల లెక్కకు సంబంధించిన సంతకం చేసిన వివరాల్ని కూడా అందుకుంటారని తెలిపారు. అభ్యర్థుల ఏజెంట్ల సమక్షంలోనే ఈవీఎంలను సీల్ చేస్తారని, ఆ సీల్స్‌పైనా వారి సంతకాలు ఉంటాయని వివరించారు. తర్వాత యంత్రాలను స్ట్రాంగ్‌రూంలో భద్రపరుస్తారని, అభ్యర్థులు లేదా వారి ప్రతినిధులు వాటి భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. .

**ముగ్గురు ఉండడం కరెక్టే**

ఎన్నికల సంఘంలో ముగ్గురు కమిషనర్లు ఉండటాన్ని కూడా మాజీ అధికారులు సమర్థించారు. 1995లో సుప్రీం కోర్టు దీనిని సమర్థించిందని, ఒకే వ్యక్తి చేతిలో అధికారం కేంద్రీకృతం కాకుండా ఉండటానికే ఈ విధానం ఉందని తెలిపారు. ముగ్గురు ఎన్నికల కమిషనర్లు ఉండటం వల్ల కీలక నిర్ణయాలపై సమష్టిగా చర్చించి నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంటుందని, ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోలేరని అభిప్రాయపడ్డారు.